

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

45 ఏళ్ళ నా రాజకీయ జీవితం మీద మచ్చ వేయడానికి ఎన్నో కుట్రలు జరిగాయి. కానీ ఎవరివల్లా కాలేదు. ఎందుకంటే నిప్పులా బతికా. తెలుగు ప్రజల బాగు గురించి ఆలోచించడం తప్ప, నాకు మరొక ధ్యాస ఉండదు. ప్రజల గురించి పోరాడుతున్నా కాబట్టే ఈ రోజు ఈ బెదిరింపులు... అక్రమ అరెస్టులు. ఇవి ఏవీ నన్ను, నా ప్రజల నుండి వేరుచేయలేవు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

ఉద్యోగులు జగన్‌కు బుద్ధి చెప్పటం ఖాయం: అశోక్‌బాబు 3

చిన్నారులకు అందించే పోషకాహారంలో కూడా కక్కుర్తి జగన్‌పై సునీత మండిపాటు 4

జగన్‌కు తెలిసింది అరాచకం, దోపిడీ, విధ్వంసం మాత్రమేనన్న ధూళిపాళ్ల 5

## చంద్రబాబుకు హైకోర్టులో స్వల్ప ఊరట

**ఐఆర్ఆర్, అంగళ్లు కేసుల్లో అరెస్ట్ వద్దని మధ్యంతర ఉత్తర్వులు**



అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్), అంగళ్లు కేసుల్లో టీడీపీ అధినేత చంద్రబాబుకు హైకోర్టులో ఊరట లభించింది. అంగళ్లు కేసులో 12వ తేదీ(గురువారం) వరకు చంద్రబాబును అరెస్టు చేయొద్దని హై కోర్టు ఆదేశించింది. ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులోనూ 16వ తేదీ(సోమవారం) వరకు అరెస్టు చేయొద్దని ఆదేశాలు ఇచ్చింది. ఈమేరకు రెండు కేసుల్లోనూ ఉన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు కేసుల్లో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ రెండు కేసుల్లోనూ చంద్రబాబును అరెస్టు చేయకుండా

- మిగతా 2లో..

## ఓటర్ల జాబితాపై అప్రమత్తం!

**జగన్‌రెడ్డి ముఠా పన్నాగాలను తిప్పికొట్టేలా పార్టీ నేతలకు అచ్చెన్న దిశానిర్దేశం**

అమరావతి: ఓటర్ల జాబితా అక్రమాల పై అప్రమత్తంగా ఉండాలని పార్టీ నేతలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. ఒక పక్క ఫామ్-7 దరఖాస్తుల పేరిట టీడీపీ సాను భూతిపరుల ఓట్లు వేల సంఖ్యలో తొలగి స్తూ, మరో పక్క అధికార పార్టీకి అను కూలంగా దొంగ ఓట్లు నమోదు చేయించే కుట్రలో వైసీపీ నేతలు ఉన్నారని హెచ్చరిం చారు.పార్టీ అధినేత చంద్రబాబును అక్రమ కేసులో జైలుకు పంపించి, మరోపక్క యువనేత లోకేష్‌కు సీఐడీ విచారణ పేరుతో నోటీసులు ఇప్పిస్తూ.. ఇలా పార్టీ నేతల దృష్టి మళ్లించి ఓటర్ల జాబితాలో అక్రమాలకు అధికార వైసీపీ కుయుక్తులు పన్నుతోందని, దీనిపై నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించి.. జగన్‌రెడ్డి ముఠా పన్నాగాలను తిప్పి కొట్టాలన్నారు. ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ ఉండాలన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంతో బుధవారం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల నేతలతో

- మిగతా 2లో..



## ఇన్నర్ రింగ్ రోడ్డు పడితే హెరిటేజ్‌కే నష్టం!

**సీఐడీ విచారణలో తెలిసిందన్న లోకేష్**



- రెండో రోజూ తిప్పితిప్పి మళ్లీ అవే ప్రశ్నలు
- నా తల్లి ఐటీ రిటర్న్‌లు చూపించి ప్రశ్నించారు
- కేసుకి సంబంధం లేని నా తల్లి ఐటీ రిటర్న్‌లు సీఐడీకి ఎలా వచ్చాయి
- దీనిపై న్యాయపరమైన చర్యలకూ వెనుకాడం
- స్కిల్ ప్రాజెక్టులో కీలకమైన అజయ్ కల్లం రెడ్డి, ప్రేమచంద్రారెడ్డి పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేవేం?
- ఈ ఇద్దరూ సైకో జగన్ పక్కనే సలహాదారులుగా ఉన్నారని వదిలేశారా?

2

### ఏపీ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులు

**సీజేఐ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు**

న్యూఢిల్లీ: ఏపీ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులు రాబోతున్నారు. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం ఏపీ హైకోర్టు జడ్జీలుగా నలుగురు న్యాయవాదులను సిఫారసు చేసింది. హరినాథ్ నూనెపల్లి, కిరణ్మయి మండవ, సుమతి జగడం, న్యాపతి విజయ్‌లను హైకోర్టు జడ్జీలుగా కొలీజియం సిఫారసు చేసింది. త్వరలోనే ఈ నలుగురు న్యాయమూర్తులు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల ఏపీ హైకోర్టు నుంచి పలువురు న్యాయమూర్తులు బదిలీపై వెళ్లడం తెలిసిందే. ఈ నలుగురు గతంలో న్యాయవాదులుగా వ్యవహరించారు. వీరిని జడ్జీలుగా నియమించాలని ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్, ఇద్దరు సీనియర్ జడ్జిలు సంప్రదింపులు జరిపి, ఆ మేరకు ప్రతిపాదనలు పంపారు. ఆ నలుగురి అర్హతలు గుర్తించిన సుప్రీంకోర్టు వారిని న్యాయమూర్తులుగా నియమించవచ్చంటూ తాజాగా సిఫారసు చేసింది.

### యువత కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్త పథకం

- నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు పెంపొందించటం లక్ష్యం
- మేరా యువ భారత్(మై భారత్) పేరుతో వేదిక
- అక్టోబర్ 31న ప్రారంభం

5

### గర్భిణులకు ఇచ్చేది విషాహారమా?

అమరావతి: గర్భిణులకి విషాహారం పంపిణీ చేయిస్తున్న సైకో జగన్‌ను నమ్మం అని జనం అంటున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. సైకో జగన్ ఇచ్చేది పౌష్టికాహారమా.. విషాహారమా? చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం జంబువారిపల్లి శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకి ఇచ్చే పౌష్టికాహారంలో చచ్చిన పాము బయటపడింది. పిచ్చి జగన్ పాలనని గాలికొదిలేసి తన రాజకీయ కక్ష సాధింపుల కోసం ప్రభుత్వాన్ని, వ్యవస్థల్ని వాడుకుంటూ ప్రశ్నించే ప్రతిపక్ష నేతలని జైలులో పెట్టించి వికృతానందం పొందుతున్నాడు. గర్భిణులకి విషాహారం పంపిణీ చేయిస్తున్న సైకో జగన్ నిన్ను నమ్మం అంటున్నారు జనం. ఏపీ హేట్స్ జగన్ అని లోకేష్ మండి పడ్డారు.

**ఏపీ హేట్స్ జగన్: లోకేష్**



### అమిత్ షాని కలిసిన లోకేష్

జగన్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లిన యువనేత

5

## మహ్మద్ రఫీ హత్య బాధాకరం

**హత్యలు, అరాచకాలతో వైసీపీ పేట్రేగుతోందని అచ్చెన్న ఆగ్రహం**



అమరావతి: తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ రఫీ హత్య అత్యంత బాధాకరమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం అనుప్పల్లి పంచాయతీ బొప్పరాజుపల్లికు చెందిన టీడీపీ నేత మహ్మద్ రఫీని అధికార మదంతో వైసీపీ నాయకులు దాడిచేసి హతమార్చడం వైసీపీ పాశవిక పాలనకు అద్దం పడుతోందని బుధవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు. టీడీపీ జెండా మోస్తూ, తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం అహర్నిశలు తపించే రఫీ లాంటి కార్యకర్తని కోల్పోవడం ఆవేదన కలిగించింది. వైసీపీ నేతలకు అధికారం ఉన్నామనే అహంకారం ఏస్థాయికి చేరిందో ఈ ఘటనే నిదర్శనం. జగన్ రెడ్డి రాష్ట్రంలో అరాచకాన్ని పెంచి పోషిస్తుంటే, గ్రామ స్థాయిలో ఆ పార్టీ కార్యకర్తలు పట్టపగలే దాడులు, దౌర్జన్యాలతో అరాచకాలకు దిగుతున్నారు. వైసీపీ నేతల దాడిలో ప్రాణాలు వదిలిన మహ్మద్ రఫీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఓటర్ల జాబితాపై అప్రమత్తం!

**జగన్ రెడ్డి ముఠా పన్నాగాలను తిప్పికొట్టేలా పార్టీ నేతలకు అచ్చెన్న దిశానిర్దేశం**



(మొదటి పేజీ తరువాయి)

అచ్చెన్నాయుడు సమావేశమై పార్టీని మరింత బలోపేతం చేయటం, అధికార వైసీపీ అరాచకాలను, కేసుల పేరుతో సాగిస్తున్న దాష్టీకాలను సమర్థవంతంగా ఎదుర్కొనే విషయమై దిశానిర్దేశం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసనలు తెలుపుతున్న పార్టీ నేతలు, కార్యకర్తలపై పోలీసులతో తప్పుడు కేసులు పెట్టిస్తూ పార్టీ శ్రేణుల మనోధైర్యాన్ని దెబ్బతీసే కుట్రలకు జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వంలోని మంత్రులు పాల్పడుతున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎటువంటి కార్యక్రమానికి పిలుపునిచ్చినా వెంటనే ముందస్తు అరెస్టులు చేయటం పోలీసులకు పరిపాటిగా మారింది.

చట్టాన్ని జగన్‌రెడ్డి సొంతానికి వాడు కుంటూ కొంత మంది పోలీసులను వైసీపీ ప్రైవేటు సైన్యంలా మార్చుకొని అరాచకానికి పాల్పడుతున్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా అధినేత చంద్రబాబు త్వరలోనే అన్నింటినీ ఛేదించుకుని కడిగిన ముత్యంలా బయటకి వస్తారన్నారు. జగన్ రెడ్డి సాగిస్తున్న అరాచకాలను పార్టీ నేతలు ఇంటింటికీ తీసు కెళ్లాలన్నారు. అదే సమయంలో చంద్రబాబును కుట్ర పూరి తంగా, తప్పుడు కేసులో అక్రమంగా అరెస్ట్ చేశారనే విషయమై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ఇప్పటికే ఈ విషయంలో ప్రజలందరూ వాస్తవాలు గ్రహించారన్నారు. చంద్ర బాబు అరెస్ట్‌పై జనంలో వస్తున్న వ్యతిరేకతను గ్రహించే.. సైకో జగన్ ఇప్పుడు చంద్రబాబు అరెస్ట్ గురించి తనకు తెలియదంటూ దొంగ నాటకాలు మొదలు పెట్టారన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకూ తీరని నష్టం జరిగిందని, రాష్ట్రమైతే కోలుకోలేని విధంగా విధ్వంసానికి గురయిందన్నారు. పంచాయతీల నిధులు దారిమళ్లించి వాటి నడ్డి విరిచాడు. పేదలు ఇక జగన్‌ను భరిం చలేరు. వై ఏపీ నీడ్స్ జగన్ అంటూ వైసీపీ నాయకులు ఊళ్లలోకి వస్తున్నారు. భూకబ్జాదారులు, ఇసుక దోపిడీదారులు, గనుల గజ దొంగలు, మద్యం మాఫియాలకే జగన్‌రెడ్డి కావాలి కానీ పేదలకు కాదు. ఏపీ హేట్స్ జగన్.. అనే నినాదంతో టీడీపీ నేతలు, శ్రేణులు కార్యోన్ముఖులు కావాలని అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డు పడితే హెరిటేజ్‌కే నష్టం!

## సీఐడీ విచారణలో తెలిసిందన్న లోకేష్

- రెండో రోజూ తిప్పితిప్పి మళ్లీ అవే ప్రశ్నలు
- నా తల్లి ఐటీ రిటర్న్‌లు చూపించి ప్రశ్నించారు
- కేసుకి సంబంధం లేని నా తల్లి ఐటీ రిటర్న్‌లు సీఐడీకి ఎలా వచ్చాయి
- దీనిపై న్యాయపరమైన చర్యలకూ వెనుకాడం
- స్కిల్ ప్రాజెక్టులో కీలకమైన అజయ్ కల్లం రెడ్డి, ప్రేమచంద్రారెడ్డి పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేవేం?
- ఈ ఇద్దరూ సైకో జగన్ పక్కనే సలహాదారులుగా ఉన్నారని వదిలేశారా?



అమరావతి: అప్పట్లో టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన ఇన్నర్ రింగ్ రోడ్డు పడితే హెరిటేజ్ భూములు పోతాయనే వాస్తవం సీఐడీ విచారణలో తనకు తెలిసిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. రెండో రోజు సీఐడీ విచారణ అనంతరం బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తనను ఆరుగంటల పాటు విచారించారని, మొదటిరోజు అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారని, ఇందులో 3 మాత్రం కొత్త ప్రశ్నలున్నాయన్నారు. విచారణ సందర్భంగా నా ముందు ఓ డాక్యుమెంట్ పెట్టారు. అది మా అమ్మ నారా భువనేశ్వరి ఐటీ రిటర్నులకు సంబంధించిన పత్రం. ఇది మీ వద్దకు ఎలా వచ్చిందని సీఐడీ అధికారులను ప్రశ్నించాను. వారి నుంచి సరైన సమాధానం రాలేదు. ఈ కేసులో మా అమ్మ నిందితురాలు కాదు... ఆమె ఐటీ రిటర్నులు మీ వద్ద ఎందు కున్నాయని దర్యాప్తు అధికారిని సూటిగా ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నామని, న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడమన్నారు. నిందితురాలు కానటువంటి వ్యక్తి ఐటీ రిటర్నులు ఏపీ ప్రభుత్వం చేతికి అధికారికంగా వచ్చాయా, అనధికారికంగా వచ్చాయా? అనేది తెలియాల్సి ఉంది. దీని వెనుక ఎవరున్నారో నిగ్గు తేల్చేందుకు ఐటీ శాఖకు లేఖ రాస్తాను.

లింగమనేని రమేష్‌కి అద్దె చెల్లింపులపై నన్ను ప్రశ్నించారు. ఇంట్లో ఉండి అద్దె చెల్లిస్తే క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది? రూ.10 ఉన్న సాక్షి షేర్‌ను తండ్రి అధికారం అడ్డుపెట్టుకుని రూ.350కి జగన్ కొనుగోలు చేయించినట్లు మా షేర్ లు లింగమనేని రమేష్ ఎక్కడా కొనలేదని స్పష్టం చేశారు. ప్రజా ధనాన్ని లూటీ చేసి సాక్షికి కట్టబెట్టినట్లు తాము ఎక్కడా చేయలేదన్నారు. సాక్షి ఉద్యోగుల జీతాలకు కూడా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని, ప్రజాధనంతోనే వాలంటీర్ల సాయంతో సాక్షి సర్క్యులేషన్ పెంచే కుట్రను న్యాయస్థానం కూడా తప్పుబట్టి జగన్ భార్య భారతికి నోటీసులు ఇచ్చిందన్నారు.

రాజధాని ఈ ప్రాంతంలో రావాలని 2014లో ఎవరు నిర్ణయించారు? రాజధాని మాస్టర్ డెవలపర్ ఎవరు? సీడ్ కాపిటల్ ప్రతిపాదన ఎవరిచ్చారు? ఏపీసీఆర్డీఏ ఎవరు ఏర్పాటు చేశారు? ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ ఎవరు నిర్ణయించారు... అంటూ ఈ ప్రశ్నలు అడిగారు. ఇవేవీ నా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించినవి కావు.

ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ పై సీఐడీ తనకు ఓ సినిమా చూపించిందని, అలైన్మెంట్ మార్పు వల్ల హెరిటేజ్ భూమి పోతోందని స్పష్టమైందన్నారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయాలు, జీవో, కోర్టు ఆదేశాలతో 99 ప్లాట్లకి ఇచ్చిన మినహాయింపు గురించి అడిగారని తెలిపారు. ఏపీ హైకోర్టు ఒక రోజు విచారణే అని చెప్పినా సీఐడీ అధికారుల నోటీసు మేరకు రెండోరోజూ విచారణకి హాజరయ్యానని, మూడోసారి విచారణకు పిలిచినా హాజరవుతానని, ఇప్పటివరకూ తనకు నోటీసు ఏమీ ఇవ్వలేదన్నారు. మేము అమరావతి కోర్ కేపిటల్‌లో ఒక్క గజం భూమి కొనలేదని, మేము ప్రతీ ఏటా ఆస్తులు ప్రకటిస్తున్నామని, అదనంగా ఒక్క గజం ఉన్నా తీసుకోవచ్చన్నారు.

స్కిల్ స్కాం అంటున్నారని, గుజరాత్ వెళ్లి ఆ ప్రాజెక్టు అధ్యయనం చేసింది ప్రేమ్ చంద్రారెడ్డి, ఫైళ్లపై సంతకాలు చేసిన కల్లం అజయ్ రెడ్డి ఇద్దరూ కూడా సైకో జగన్ పక్కనే సలహాదారులుగా ఉన్నారని, వీరిద్దరినీ ఎఫ్ఐఆర్లో ఎందుకు పెట్టలేదని లోకేష్ ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యలతో నష్టపోయేది రాష్ట్ర నిరుద్యోగ యువతే. సంబంధమే లేని చంద్రబాబుని కేసులో ఇరికించి అక్రమంగా నెల రోజులకి పైగా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉంచడం ముమ్మాటికీ కక్ష సాధింపు చర్యేనని లోకేష్ అన్నారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక పనులు ఉంటాయి. రెండు రోజుల పాటు నా సమయం వృథా చేశారు. ప్రభుత్వ వేధింపుల వల్ల రాష్ట్రంలో ఎవరూ పెట్టుబడులు పెట్టట్లేదు. సాక్షి టీవీలో తప్ప రాష్ట్రంలో ఎవరూ పెట్టుబడులు పెట్టే స్థితిలో లేరు. సంబంధం లేకపోయినా నాపై దొంగ కేసులు పెట్టి వేధిస్తున్నారని లోకేష్ స్పష్టం చేశారు.

### ఢిల్లీకి లోకేష్

టీడీపీ యువనేత నారా లోకేష్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. శుక్రవారం సుప్రీంకోర్టులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు క్వాష్ పిటిషన్‌పై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో క్వాష్ పిటిషన్ అంశాలపై న్యాయవాదులతో సమీక్షించేందుకు లోకేష్ ఢిల్లీకి వెళ్లారు.





# చంద్రబాబుకు హైకోర్టులో స్వల్ప ఊరట

(మొదటి పేజీ తరువాయి)

మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టును ఆయన తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు. కేసుల్లో విచారణకు సహకరిస్తామని న్యాయస్థానానికి తెలిపారు. ఈ విషయంపై సీఐడీ, హోంశాఖతో మాట్లాడి చెప్పాలని ప్రభుత్వ న్యాయవాదులకు కోర్టు సూచించింది. ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్ పెండింగ్‌లో ఉందని కోర్టుకు ఏజీ శ్రీరామ్ తెలిపారు. ఈ దశలో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోరారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం రెండు కేసుల్లోనూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లను హైకోర్టు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంగళ్లు కేసులో గురువారం వరకు అరెస్టు, పీటీ వారెంట్ అడగబోమని హైకోర్టుకు పోలీసులు హామీ ఇచ్చారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో పీటీ వారెంట్‌పై హైకోర్టు స్టే ఇచ్చింది.

### ఫైబర్ నెట్ కేసులో పీటీ వారెంట్‌పై విచారణ నేటికి వాయిదా

ఫైబర్ నెట్ కేసులో పీటీ వారెంట్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ గురువారానికి వాయిదా పడింది. సీఐడీ తరపు న్యాయవాది వివేకానంద సుదీర్ఘ వాదనలు వినిపించారు. కేసు వివరాలు, ఎందరిని అరెస్టు చేశారనే విషయాలను జడ్జికి వివరించారు. చంద్రబాబును కోర్టుకు తీసుకురావాలని వాదించారు.

పీటీ వారెంట్‌పై వాదనలు కొనసాగించేందుకు సమ్మతించిన ఏసీబీ కోర్టు... తదుపరి విచారణను గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు వాయిదా వేసింది. వాదనల అనంతరం ఏసీబీ కోర్టు నిర్ణయం వెల్లడించనుంది. చంద్రబాబు అరెస్ట్ సమయంలో అధికారుల కాల్ డేటా భద్రపరచాలన్న పిటిషన్‌పై తమ వాదనలు వినాలని చంద్రబాబు తరపు లాయర్లు కోర్టును కోరగా... గురువారం మధ్యాహ్నం వాదనలు వినేందుకు ఏసీబీ కోర్టు అంగీకరించింది. అంతకు ముందు తెదేపా అధినేత చంద్రబాబు తరపు న్యాయవాదులు వేసిన రైట్ టు ఆడియెన్స్ పిటిషన్‌ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసులో పీటీ వారెంట్‌పై ఏసీబీ కోర్టులో విచారణ వాయిదా పడింది.

చైతన్యరథం

# ఉద్యోగులు జగన్‌కు బుద్ధి చెప్పటం ఖాయం: అశోక్‌బాబు

- ఉద్యోగుల జీతాలపై మంత్రులు ఎందుకు నోరువిప్పరు
- పాలన ముగింపు దశలో ఉద్యోగులు, ఉపాధ్యాయులతో సున్నం పెట్టుకోవడం ముఖ్యమంత్రికే నష్టం
- ఉద్యోగులు, వారి కుటుంబాలు లావాలా ఈ ప్రభుత్వాన్ని దహించివేస్తారు



అమరావతి: ఈ నెలలో 11వ తేదీ దాటినా 40 శాతం మంది ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, 60శాతం మంది పింఛన్ దారులకు పెన్షన్లు అందలేదని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు తెలిపారు. ప్రతి అంశాన్ని రాజకీయం తీసుకుని మాట్లాడే మంత్రులు.. జీతాలు, పింఛన్ల చెల్లింపులపై ఎందుకు నోరు విప్పరని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఉద్యోగులు తగువిధంగా బుద్ధి చెప్పటం ఖాయమన్నారు. మంగళ గిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం అశోక్‌బాబు విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగుల జీతాలు, పింఛన్లపై సరైన సమాచారం ఇవ్వాలని ఆర్థిక శాఖను వివరాలు అడిగితే, ఎంతమందికి జీతాలు, పింఛన్లు ఇవ్వాల్సి ఉందో తెలియదని, ప్రతి నెలా రూ.5,500 కోట్ల వరకు చెల్లిస్తున్నామని, ఈ నెలలో 10 వ తేదీ నాటికి రూ.2,500 కోట్లు మాత్రమే చెల్లించినట్టు సదరు శాఖ స్పష్టం చేసిందని తెలిపారు.

ఆర్థిక శాఖ చెబుతున్న వివరాలపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తున్నాం. ముఖ్యమంత్రి స్థానంలో ఉండి తన అవసరాలు, కార్యక్రమాలకు నిధుల కొరత లేకుండా చూసుకుంటున్న వ్యక్తి, అదే విధంగా నెల జీతంపై ఆధారపడి బతికే ఉద్యోగులు, వారి కుటుంబాలు మరీ ముఖ్యంగా పెన్షనర్ల గురించి ఎందుకు ఆలోచించరని ప్రశ్నిస్తున్నాం. వాలంటీర్లతో పాటు చిన్నా చితకా ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఆర్టీసీ సిబ్బంది సహా ప్రభుత్వ ఉద్యోగులంతా కలిపి దాదాపు 13లక్షల పై చిలుకు ఉన్నారు. వారిలో ఈ నెల 11 నాటికి ఎంతమందికి జీతాలు, పింఛన్లు అందించారంటే ఆర్థిక శాఖ నీళ్లు నములుతోంది. జీతాలు, పింఛన్లు ఇవ్వలేమని ఈ ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గానీ కరాఖండిగా చెప్పరు. అలా అని నెలకాగానే ఠంఛన్‌గా చెల్లింపులు జరిగేట్టు చూడరని అశోక్ బాబు తప్పుబట్టారు.

## ఉద్యోగుల జీతాలు, సమస్యలపై మాత్రం మంత్రులు మాత్రం నోరు విప్పరు

మాజీ ముఖ్యమంత్రి జైల్లో పడుతున్న ఇబ్బందులపై వెటకారంగా మాట్లాడుతున్న సిగ్గులేని మంత్రి తన ప్రభుత్వం 11వ తేదీ వచ్చినా జీతాలు ఎందుకు ఇవ్వలేకపోయిందో మాత్రం సమాధానం చెప్పడు. ప్రతిపక్ష నేత జైల్లో ఉన్నాడని... అది వెల్‌నెస్ సెంటరో.. మరోటో కాదని తాత్కాలిక ఆనందం పొందడంపై పెడుతున్న శ్రద్ధలో సగం కూడా ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంపై మంత్రులు పెట్టడం లేదు. ప్రతి అంశాన్ని రాజకీయంగా మాట్లాడే మంత్రులు.. జీతాలు, పింఛన్ల చెల్లింపులపై ఎందుకు నోరు విప్పరు? ఉద్యోగులతో పాటు, ఉద్యోగ సంఘాలు మాతో (వైసీపీతో) లేవని గతంలో సకల శాఖల మంత్రిగా పిలుచుకునే ఒకాయన చెప్పుకొచ్చారు. మరో మంత్రేమో జీతాలు ఆలస్యంగా ఇస్తారు..దానివల్ల ఏమవుతుంది అని పెడధోరణితో మాట్లాడుతున్నాడు. ఇలా ఉద్యోగుల్ని... పింఛన్ దారుల్ని ఇబ్బందులు పెట్టడం ఈ ప్రభుత్వానికి, మంత్రులకు అలవాటుగా మారిందనే చెప్పాలని అశోక్‌బాబు విమర్శించారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని పక్కనపెట్టి ఎన్నికలకు వెళ్తే తనకు తిరుగుండదని జగన్ అనుకోవడం మూర్ఖత్వమే

రాష్ట్రంలో ఉన్న 13 లక్షల పైచిలుకు ఉద్యోగుల్లో నరనరాన నీలి రక్తం నింపుకున్నవారు లక్షా 30 వేల మంది ఉంటారు. మిగిలిన 12 లక్షల ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డికి ఆయన ప్రభుత్వానికి బొక్క పెట్టడం ఖాయం. గత ఎన్నికల్లో ఉద్యోగులు వారి ఓట్లు వేయడంతో పాటు.. ప్రజల్ని కూడా ప్రభావితం చేసి వైసీపీకి ఓట్లు వేయించారనే వాస్తవాన్ని ముఖ్యమంత్రి విస్మరించకూడదు. టీడీపీ ప్రభుత్వాన్ని కాదని ఉద్యోగులు, ఉపాధ్యాయులు దూరం జరిగారు తప్ప.. వారిని మా ప్రభుత్వం పక్కన పెట్టలేదు. పని చేయిస్తున్నారనే వారు అనాడు అలా వ్యవహరించారు. టీడీపీ ప్రభుత్వంలో ఎన్ని సమస్యలున్నా.. ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగులకు ఠంఛన్ గా 1వ తేదీనే జీతభత్యాలు అందేవి. ఆ రోజు సెలవు అయితే.. దానికి ముందురోజే అందేవి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు మాతో లేరు కాబట్టి.. వారిని పట్టించుకోవాల్సిన అవసరం మాకు లేదన్నట్టు ఈ ముఖ్యమంత్రి, ప్రభుత్వం వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని పక్కన పెట్టి ఎన్నికలకు వెళ్తే...తనకు తిరుగుండదని జగన్ అనుకుంటే అంతకంటే మూర్ఖత్వం మరోటి ఉండదు. ఉద్యోగుల పక్షాన ఉద్యోగ సంఘం నేతలు నోరెత్తడం లేదంటే వారిని ప్రభుత్వం ప్రలోభపెట్టింది కాబట్టే. సాదాసీదా ఉద్యోగులు, నెలజీతంపై ఆధారపడి బతికేవారు ఒక్కనెల జీతం ఆలస్యమైనా అనేక సమస్యలు ఎదుర్కోవాల్సిన దుస్థితి. అలానే ఔట్ సోర్సింగ్...కాంట్రాక్ట్ సిబ్బందికి ప్రభుత్వం రెండు, మూడు నెలలైనా జీతాలు ఇవ్వడంలేదు. అలాంటి వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వారంతా ఇప్పుడు మౌనంగా ఉండి ప్రభుత్వం పెడుతున్న బాధల్ని భరించినా సమయం వచ్చినప్పుడు ఏం చేయాలో అది చేస్తారని అశోక్ బాబు స్పష్టం చేశారు.

## రూ.10.85 లక్షల కోట్ల అప్పులు చేసిన జగన్‌రెడ్డి.. జీతాలు, పింఛన్ల చెల్లింపులకు నెలకు రూ.5,500 కోట్లు ఇవ్వలేకపోతున్నాడు

చంద్రబాబునాయుడికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరుపున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీతో వాదనలు వినిపించిన, ఉద్యోగసంఘం నేత ఒకరి విషయంలో అదే న్యాయస్థానంలో ఎందుకు సరైన న్యాయపోరాటం చేయలేకపోయింది? ఉద్యోగుల గొంతు నొక్కేందుకు వైసీపీ ప్రభుత్వం పెంచి పోషించిన ఒక భస్మాసుర హస్తం నేడు అదే ప్రభుత్వానికి తలనొప్పిగా మారిందనేది వాస్తవం. అప్పులు తేవడం.. అవి తీర్చడానికి మరలా అప్పులు చేయడం ఇదీ ఈ ప్రభుత్వ నిత్యకృత్యం. మంగళవారం రూ.450 కోట్ల అప్పులు తెస్తే.. ఆ సొమ్ము ఓవర్ డ్రాఫ్ట్ కింద జమైంది. దాదాపు రూ.10.85 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంపై ఉంది. ఆ అప్పుకు వడ్డీలు అదనం. ఈ ప్రభుత్వం ఏం చేసినా చేయకపోయినా.. నెలకాగానే జీతాలు, పింఛన్లకు రూ.5,500 కోట్లు చెల్లించాలి. రూ.1800 కోట్లు భరోసా కింద ఇచ్చే సామాజిక పింఛన్లకు చెల్లించాలి. రూ.500 నుంచి రూ.600 కోట్ల వరకు వడ్డీలు కట్టాలి. వీటిలో ఏ ఒక్కదానికి చెల్లింపులు ఆపినా ఈ ప్రభుత్వ మనుగడే కష్టంగా మారుతుంది. రాష్ట్ర ఆదాయం రూ.10 వేల కోట్లకు మించిలేదు. ఏ పనిచేయాలన్నా.. ఎవరికి చెల్లించాలన్నా జగన్ సర్కార్ కు అప్పులే దిక్కు ఇప్పటివరకు చేసిన అప్పులు రూ.10.85 లక్షల కోట్లు అయితే.. ప్రజలకు అందే సంక్షేమం మాత్రం అత్తెసరుగానే ఉంది. ఇసుక, మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయం, మైనింగ్ ఇతరత్రా మార్గాల్లో వచ్చే ఆదాయం ఎటు పోతోందో తెలియదు. ఆఖరికి ప్రభుత్వ పనులకు ఇసుక సరఫరా చేసే కాంట్రాక్టర్లు కూడా బిల్లులు చెల్లించాల్సిందనే స్థితికి వైసీపీ నేతలు వచ్చారు. స్వయంగా చీఫ్ సెక్రటరీ చెప్పినా వైసీపీ నేత ఒకరు బిల్లులు ఇవ్వడం కుదరదని తెగేసిచెప్పారు. అదీ ఈ ప్రభుత్వ తీరు అని అశోక్‌బాబు విమర్శించారు.

## ఉద్యోగులు, వారి కుటుంబాలు ఈ ప్రభుత్వాన్ని దహించడం ఖాయం

మాజీ ముఖ్యమంత్రి అరెస్ట్ విషయం తనకు తెలియదని చెప్పే స్థితిలో జగన్ ఉన్నాడంటే ఆయన ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగడానికి ముమ్మాటికీ అనర్హుడే. ప్రధాన ప్రతిపక్ష నేత అరెస్ట్ విషయం తనకు తెలియదని చెబుతూ, వెకిలినవ్వులు నవ్వుతూ, ఖూనీకోరుల్ని దోపిడీదారుల్ని ముఖ్యమంత్రి పెంచిపోషిస్తున్నాడు. జగన్ కు ఇంకా మూడునెలలే సమయం ఉంది. 2024 ఫిబ్రవరిలో ఎన్నికలకు వెళ్తానంటున్నాడు. అదే నిజమైతే ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తాడో, సీపీఎస్ వ్యవహారాన్ని ఎలా పరిష్కరిస్తాడో సమాధానం చెప్పాలి. పాలన ముగింపు దశలో ఉద్యోగులు, ఉపాధ్యాయులతో సున్నం పెట్టుకుంటే, జగన్ రెడ్డికి జరిగే నష్టం ఊహకు అందదు. ఎంత వీలైతే అంత రాష్ట్రాన్ని, ప్రజల్ని నాశనం చేయడమే తన ధ్యేయమన్నట్టుగా జగన్ రెడ్డి తీరు ఉంది. వైసీపీ ప్రభుత్వం తమకు చేసిన అన్యాయాన్ని మాత్రం ఉద్యోగులు..పింఛన్ దారులు ఎప్పటికీ మర్చిపోరనే వాస్తవాన్ని జగన్ తెలుసుకుంటే మంచిది. ఉద్యోగులు, వారి కుటుంబాలు అగ్నిపర్వతంలోని లావాలా ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని కచ్చితంగా దహించివేస్తారని అశోక్ బాబు తేల్చిచెప్పారు.




పట్టాదారు పాస్ పుస్తకాలు

రైతాంగం తమ భూముల వివరాల కోసం రెవెన్యూ అధికారుల పై ఆధారపడకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి యాజమాన్య హక్కుని కల్పించిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్ధన్

మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ





ఏజెన్సీలో వైద్యం

గిరిజనుల వైద్య సౌకర్యాలు మెరుగుపరచడం కోసం ఆసుపత్రుల పడకల సంఖ్య 250 నుంచి 610కి పెంచారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్

యువతకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?




నేడు

వాలంటీర్ వ్యవస్థతో స్థానిక సంస్థలను, ఉద్యోగులను నిర్లక్ష్యం చేశారు. అత్యున్నత ఉద్యోగాలు కల్పించే ఊసే లేదు.

ఉపాధి లేకుండా యువతను నిర్వీర్యం చేస్తున్న జగన్‌రెడ్డి

చైతన్యరథం

# డెల్టా ఆయకట్టుకు వెంటనే నీరివ్వాలి

- మాజీ మంత్రులు ఆనంద్ బాబు, ఆలపాటి డిమాండ్
- రాష్ట్ర ప్రభుత్వానికి సాగునీటి పంపిణీ విషయంలో కనీస ప్రణాళిక లేదని విమర్శ
- పట్టిసీమ నీటిని తీసుకొచ్చి పంటలు కాపాడాలని వినతి



తెనాలి: కృష్ణా డెల్టాలో నీరందక పంటలు ఎండి పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీమంత్రులు నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజా ధ్వజమెత్తారు. వరిపైరు పాలుపోసుకునే దశలో ఉన్న సమయంలో నీరు ఇవ్వ టం లేదంటూ గుంటూరు జిల్లా తెనాలిలో బుధవారం ఇరిగేషన్ డీఈ కార్యాలయం వద్ద రైతులతో కలిసి ఆనంద్‌బాబు, రాజేంద్రప్రసాద్ ఆందోళన చేశారు. పట్టిసీమ నీటిని తీసుకొచ్చి కృష్ణాడెల్టాలోని పంటలకు కాపాడాలని డీఈకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సంద ర్భంగా ఆనంద్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సాగునీటి పంపిణీ విషయంలో కనీస ప్రణాళిక లేదని విమర్శించారు. నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు కు బూతులు మాట్లాడటం తప్ప సాగు నీరు గురించి తెలియదన్నారు. కృష్ణా డెల్టా పరిధిలో కనీసం సాగునీటి కాలువల మరమ్మతులు చేయలేదన్నారు. ఖరీఫ్ సీజన్ ముందే కాలువలు బాగు చేయాలన్న ఆలోచన లేదని మండిపడ్డారు. వైసీపీ ఎమ్మెల్యేలు గడప గడపకు కార్యక్రమం తిరుగుతున్నారు కానీ రైతు లకు నీరు ఇవ్వాలనే తలంపు లేదన్నారు. చంద్రబాబు ముందుచూపుతో పట్టిసీమ నిర్మించి కృష్ణా డెల్టాకు నీరు ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పుడు పులిచింతల నీరు మొత్తం ఖాళీ అయిపోయాక హడావుడి చేస్తున్నారన్నా రు. కనీసం పట్టిసీమ పంపులు మరమ్మతులు కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి పోయే పరిస్థితి ఉంటే అధికారులు, ఎమ్మెల్యేలు సమా ధానం చెప్పటం లేదన్నారు. సీఎం జగన్ కృష్ణా జలాలపై హక్కులు పూర్తిగా వదిలేసేందుకు సిద్ధమ య్యారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులు మార్చాలని కోరితే జగన్ మౌనంగా ఉన్నారన్నారు. సీఎం వైఖరితో రాష్ట్రంలో భవిష్యత్తులో దారుణమైన పరిస్థితి రాబోతోందని.. వెంటనే ప్రభుత్వం నిద్ర లేచి డెల్టా ఆయకట్టుకు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లోనీరు ఇవ్వకపోతే ఉద్యమం చేస్తామని నక్కా ఆనందబాబు హెచ్చరించారు.

### సీఎంకు వ్యవసాయంపై కనీస అవగాహన లేదు

రాష్ట్ర సీఎంకు వ్యవసాయం అంటే కనీస అవగా హన లేదని మాజీ మంత్రి ఆలపాటి రాజా విమర్శలు గుప్పించారు. కృష్ణా డెల్టాకు 15వేల క్యూసెక్కుల నీరు అవసరమని.. ఇప్పుడు కేవలం 7వేల క్యూసెక్కులు మా త్రమే ఇస్తున్నారని తెలిపారు. కాలువల ద్వారా పొలా లకు వచ్చే సరికి నీరు ఇంకా తగ్గిపోతుందన్నారు. రైతు ల పట్ల, పంటల పట్ల వైసీపీ ప్రభుత్వంలో కనీస సమీ క్షలు లేవని మండిపడ్డారు. చంద్రబాబును అరెస్టు చేసి సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నారని.. ప్రస్తుతం వరి పంట పాలు పోసుకునే దశలో ఉంటే నీరు ఇవ్వకపోతే పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. కాలువల మరమ్మతు లు చేయకుండానే బిల్లులు చేసుకుంటున్నారన్నారు. సీఎం ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసినా కృష్ణా జలాల అంశం మాట్లాడకుండా వచ్చేశారని.. కేవలం సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తే సరిపోతుందా అంటూ ఆలపాటి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయం

## మంత్రుల వసతిపై కమిటీ

అమరావతి: విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయం, మంత్రులకు వసతి కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. సీనియర్ అధికారులకు తాత్కాలిక వసతి గుర్తింపునకూ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి సమీక్షలపై విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయ గుర్తింపునకు పురపాలక, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కమిటీని ఏర్పాటు చేశారు.

---



## టీడీపీ నేత రఫీ హత్య దారుణం: లోకేష్

మానవత్వం మర్చిపోయి చిన్న పిల్లల గొడవకి కూడా వైసీపీ గూండాలు హత్యలకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం బొప్పరాజు పల్లె టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీని వైసీపీ నేత సిద్దిక్ హత్య చేయడం రాష్ట్రంలో భయానక పరిస్థితులకు అద్దం పడుతోందన్నారు. నిందితులను పట్టుకోవాల్సిన పోలీసులు వారిని కాపాడే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. వైసీపీ గూండాయిజానికి బలైన మహమ్మద్ రఫీ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.

---

# చిన్నారులకు అందించే పోషకాహారంలో కూడా కక్కుర్తి

## జగన్‌పై ఆచంట సునీత మండిపాటు

- కోడిగుడ్లు, ఆహారప్యాకెట్లపై బొమ్మలు వేసుకోవడంలో ఉన్న శ్రద్ధలో సగం కూడా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై లేదు
- జగన్ పేదల పక్షపాతే అయితే పేద పిల్లలు తినే ఖర్జూరాల్లో పాము కళేబరాలు వస్తే ఎందుకు స్పందించలేదు?
- కాంట్రాక్టర్లతో కుమ్మక్కై, చిన్నపిల్లల ఆహారాన్ని కూడా విషతుల్యం చేస్తున్న సొంతపార్టీ వారిపై చర్యలేవీ?
- భూకబ్జాలు, రిసార్టుల ఏర్పాటుపై ఉన్న శ్రద్ధ అంగన్ వాడీ కేంద్రాలు.. అక్కడి ఆహారంపై మంత్రి ఉష శ్రీ చరణ్‌కు లేదు



అమరావతి: అంగన్‌వాడీ పాఠశాలల్లోని చిన్నారులకు అందించే పోషకాహారం విషయంలో జగన్ కక్కుర్తికి పాల్పడుతున్నాడని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని వైఎస్సార్ పురుగుల పోషణగా మార్చాడని టీడీపీ అంగన్‌వాడీ, డ్వాక్రాసాధికార విభాగాల రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 55 వేలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు 25 లక్షల మంది ఉంటే, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వమే నాణ్యమైన, ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలన్నారు. కానీ వాస్తవంలో జరిగేది అందుకు పూర్తి భిన్నం. చిత్తూరు జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే ఖర్జూరాల్లో పాము కళేబరం బయటపడటం ఈ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం. పిల్లలకు పాము కళేబరాలు.. పురుగులతో కూడిన ఆహార పదార్థాలు అందించడమేనా జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ? ఇలాంటి విషతుల్యమైన ఆహారం పేద పిల్లలకు అందిస్తున్న జగన్ .. తాను పేదల ప్రతినిధినని సిగ్గులేకుండా గొప్పలు చెప్పుకుంటు న్నాడు. పేద మహిళలు, పేదబిడ్డలకు సరైన, నాణ్యమైన ఆహారం అందించలేని ముఖ్యమంత్రి పేదల ప్రతినిధా? పిల్లలు తినే ఖర్జూరాల్లో పాము కళేబరాలు రావడంపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబుతారు? స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ తక్షణమే ఈ అంశంపై స్పందించాలి. భూకబ్జాలు, రిసార్టుల ఏర్పాటుపై పెట్టే శ్రద్ధలో సగమైనా అంగన్ వాడీ సిబ్బంది సమస్యలు, అక్కడి ఆహారంపై మంత్రి పెట్టాలి. ఖర్జూర ప్యాకెట్లలో పాము కళేబరం రావడంపై మంత్రి తక్షణమే శాఖాపరమైన దర్యాప్తు జరిపించి, అలాంటి ఆహారాన్ని సరఫరా చేసిన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని సునీత డిమాండ్ చేశారు.

### జగన్ ప్రచార పిచ్చి కేంద్రాలుగా అంగన్‌వాడీ కేంద్రాలు

టీడీపీ ప్రభుత్వంలో అంగన్‌వాడీ కేంద్రాలు మనో వికాస కేంద్రాలుగా వ్యవహరించాయి. మహిళలు, చిన్నారులకు రోజుకో విధంగా నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారాన్ని అందించాయి. చిన్నారుల జ్ఞాపకశక్తిని.. అవగాహనాశక్తిని పెంచేలా బోధనాపర మైన కార్యక్రమాలు నిర్వహించాయి. అలాంటి అంగన్‌వాడీ కేంద్రాల్ని జగన్‌రెడ్డి తన ప్రచార పిచ్చి కేంద్రాలుగా మార్చాడు. ప్రభుత్వ పాఠశాలలు, భవనాలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలకు పార్టీ రంగులేసి వేలకోట్ల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశాడు. ఆఖరికి అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్లు, ఆహార ప్యాకెట్లపై కూడా తన బొమ్మలు, వైసీపీ రంగులేసే దుస్థితికి దిగజారాడు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పేరుతో అందించిన కిట్లపై కూడా జగన్ బొమ్మలే. ఏం ఘనకార్యం చేశాడని జగన్ తన బొమ్మలు, తన పార్టీ రంగుల కోసం ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నాడు. ఈ ముఖ్యమంత్రి ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా.. దేశం మెచ్చిన నాయకుడా? తన బొమ్మలు, పార్టీ రంగులకు తగలేసిన సొమ్మును పిల్లల సంక్షేమానికి వెచ్చించి ఉంటే, నేడు పాము కళేబరాలతో కూడిన ఆహారం అంగన్ వాడీ కేంద్రాల్లో కనిపించేది కాదు. గతంలో కూడా ఇలానే కాల పరిమితి ముగిసిన పాలను మహిళలకు, పిల్లలకు అందించారు. గతంలో ఎన్నోసార్లు అంగన్వాడీ కేంద్రాల్లో సరఫరా చేసే వస్తువులు, ఆహారపదార్థాలు నాసిరకంగా ఉండటం, బియ్యంలో, చిక్కీల్లో పురుగులు రావడంపై ఫిర్యాదులు వచ్చినా... అధికారులు, పీడీలు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈనాడు ఏకంగా ఖర్జూరం ప్యాకెట్లలో పాము కళేబరం వచ్చిందంటే అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. జగన్ ఆయన భార్యాపిల్లలు మాత్రం వేలకోట్లు ఖర్చుచేసి మంచి రుచికరమైన ఆహారం తినవచ్చు.. కానీ పేద పిల్లలు పేద మహిళలు మాత్రం పురుగులమయమైన పదార్థాలు తినాలా అని సునీత మండిపడ్డారు.

### దోచుకోవడంపై ఉన్న శ్రద్ధలో సగమైనా అంగన్‌వాడీ కేంద్రాలపై పెట్టాలి

అంగన్ వాడీ భవనాలు శిథిలావస్థకు చేరినా, వాటిలో కనీస వసతులు లేకపోయినా, అంగన్‌వాడీ సిబ్బంది జీతాలు పెంచమని కోరినా, కేంద్రాలకు నాణ్యమైన ఆహారం అందకపోయినా ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి స్పందించరు. చిత్తూరు జిల్లాలో పాము కళేబరమున్న ఖర్జూరాలు అంగన్ వాడీ కేంద్రానికి ఎలా వచ్చాయో, అవి సరఫరా చేసే కాంట్రాక్టర్ ఎవరో.. వారిపై ఏం చర్యలు తీసుకుంటారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. మంత్రి ఉషశ్రీ చరణ్ పదవిని అడ్డుపెట్టుకొని దోచుకోవడం కాకుండా..అంగన్ వాడీ సిబ్బంది సమస్యలు..అంగన్ వాడీ కేంద్రాల దుస్థితి.. కేంద్రాల్లోని ఆహారంపై దృష్టిపెట్టాలి. అంగన్ వాడీ సిబ్బందికి పనిభారం పెంచిన ప్రభుత్వం వారు అడిగే కనీస వేతనం ఎందుకివ్వదు? దిక్కుమాలిన యాప్ లు పెట్టి... అంగన్ వాడీ సిబ్బందిని.. మహిళల్ని ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం కేవలం పథకాల్లో కోతలు పెట్టి... లబ్ధి పొందాలని చూస్తోంది. జగన్మోహన్ రెడ్డే పెద్ద విషపురుగు. అలాంటి వ్యక్తి పాలనలో చిన్నారులు, మహిళలకు నాణ్యమైన ఆహారం అందుతుందా? అంగన్ వాడీ సిబ్బందితో పాటు ఆశావర్కర్లు, యానిమేటర్లు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా మోసపూరిత ముఖ్యమంత్రికి ఎలా బుద్ధిచెప్పాలా అని ఎదురు చూస్తున్నారు. బటన్ నొక్కుతున్నాను.. తాను పేదల పక్షపాతినని గొప్పలు చెప్పడం మానేసి జగన్ ప్రజల్లోకి వస్తే, వారు పడే బాధలు తెలుస్తాయి. అంగన్ వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆరోగ్యక రమైన ఆహారం అందించే వరకు ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని వదిలిపెట్టేది లేదు. బాలింతలు, గర్భిణులు, చిన్నారుల పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని సునీత స్పష్టం చేశారు.

# దర్యాప్తు అధికారి మార్పు వెనక పెద్ద కుట్ర

- జగన్‌కు తెలిసింది అరాచకం, దోపిడీ, విధ్వంసం మాత్రమేనన్న ధూళిపాళ్ల
- ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో తప్పుడు మార్గాల్లో చంద్రబాబునో, మరొకరినో ఇరికించాలన్న దురుద్దేశంతోనే మార్చారు
- చంద్రబాబు అరెస్ట్ తనకు తెలియదని జగన్ చెప్పడం.. ఆయన నటనా కౌశలానికి మచ్చుతునక

అమరావతి: జగన్‌కు తెలిసింది అరాచకం, దోపిడీ, విధ్వంసమేనని వాటిపై పూర్తి పేటెంట్ రైట్స్ ఆయనవేనని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్ట్ విషయం తనకు తెలియదని ముఖ్యమంత్రి చెప్పడం.. ఆయనలోని నటనాకౌశలానికి మచ్చుతునకని, జగన్ నవ్వు పైశాచికత్వానికి పరాకాష్ట అని ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్ కేసు విచారణ చేస్తున్న అధికారిని ఉన్నపళంగా ఎందుకు మార్చారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. ఏఎస్పీ స్థాయి అధికారి జయరాజ్ ను మార్చి, డీఎస్పీ స్థాయి అధికారి విజయ్ భాస్కర్ ను ఎందుకు నియమించారో ప్రభుత్వం చెప్పాలి. అధికారి మార్పుని బట్టే.. ఇన్నర్ రింగ్ రోడ్ కేసు విచారణలో ప్రభుత్వపాత్ర ఉందని స్పష్టమవుతోంది. న్యాయస్థానాల్లో కేసుల విచారణ కీలక దశలో ఉందని చెప్పే ప్రభుత్వం.. అర్థం పర్థం లేకుండా విచారణాధికారుల్ని ఎందుకు మారుస్తోంది? తాము చెప్పినట్టు వినడం లేదనే జయరాజ్ ను తప్పించారా? అధికారిని మార్చడం ద్వారా ప్రభుత్వం పెద్దకుట్రకు ప్రణాళికలు వేస్తోందని అర్థమవుతోంది. శాంతిభద్రతల వ్యవహారాలు.. వాటిని పర్యవేక్షించే విభాగాలు.. విచారణ సంస్థలు అన్నీ ముఖ్యమంత్రి అధీనంలోనే ఉంటాయనేది అందరికీ తెలుసునన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపే సంస్థలు, అధికారులు అందరూ ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని ప్రజలకు బాగా తెలుసు. ముఖ్యమంత్రి .. ప్రభుత్వం మోపే అన్ని అభియోగాలు.. అభాండాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు ఆధారాలతో సహా సమాధానం చెబుతూనే ఉంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు సంబంధించిన వాస్తవాలను అన్ని రూపాల్లో ఇప్పటికే ప్రజల ముందు ఉంచింది. అవేవీ ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కనిపించవు. కేవలం చంద్రబాబు జైల్లో ఉండాలి..తాము ఆనందించాలన్నదే వారి లక్ష్యం. చంద్రబాబు అరెస్ట్ పై... ఆయన జైల్లో ఉండటంపై మంత్రులు అంబటి రాంబాబు, అమర్నాథ్.. మరికొందరి వ్యాఖ్యలు వారి అహంకారానికి,



అజ్ఞానానికి నిదర్శనం. నోరుందని ఇష్టమొచ్చినట్టు మాట్లాడే మంత్రులకు ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారు. చంద్రబాబునాయుడి భద్రత, జైల్లోని పరిస్థితులపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేయడం మంత్రులకు హాస్యంగా కనిపిస్తోందని నరేంద్ర దుయ్యబట్టారు.

ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ప్రజలు, రాష్ట్రం కోసం పనిచేయాల్సిన వ్యక్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసిన కేసుపై 20 నెలలుగా సీఐడీ విచారణ జరుపుతోంది. ఇన్ని నెలల్లో ఏమీ తేల్చకపోయినా..ఎలాంటి ఆధారాలు లేకపోయినా చంద్రబాబుని అరెస్ట్ చేశారు. ఈ పని ఎందుకు చేశారంటే జగన్ తన రాజకీయ కక్షతో.. పైశాచిక ఆనందం కోసం చేశాడని చిన్నపిల్లలు కూడా చెబుతారని నరేంద్ర అన్నారు.

జగన్ రాజకీయ కుట్రల్లో పావులుగా మారి తప్పుచేసిన అధికారులను వదిలేది లేదు ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో తప్పుడు మార్గాల్లో ఏదోరకంగా చంద్రబాబునో, మరొకరినో ఇరికించాలన్న దురుద్దేశంతోనే ప్రభుత్వం అధికారిని మార్చినట్టు స్పష్టమవుతోంది. దర్యాప్తు అధికారిని మార్చి అతని ద్వారా తాము అనుకునేది చక్కబెట్టుకోవాలని ప్రభుత్వం అనుకుంటే, అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటుంది. అలానే పరిధిదాటి వ్యవహరించే అధికారులు కూడా తెలుగుదేశం ప్రభుత్వం రాగానే తీవ్రంగా బాధపడాల్సి వస్తుంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ సర్కార్ రాజకీయ కుట్రలతో ఆడించే ఆటలపై.. వాటిలో పావులుగా మారి, ముఖ్యమంత్రికి దాసోహమైన అధికారులపై పూర్తిస్థాయిలో దృష్టి పెడుతుందని ధూళిపాళ్ల నరేంద్ర హెచ్చరించారు.

# అమిత్ షాని కలిసిన లోకేష్

**జగన్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను కేంద్ర హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లిన యువనేత**



ఢీల్లీ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బుధవారం రాత్రి ఢీల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాని కలిసారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని జగన్ రెడ్డి ప్రభుత్వం పాల్పడు తున్న కక్ష సాధింపు చర్యలను అమిత్‌షాకు లోకేష్ వివరించారు. చంద్రబాబు అరెస్ట్, విచారణ పేరుతో తమని వేధిస్తున్న జగన్ కక్ష సాధింపు చర్యలను అమిత్ షా దృష్టికి లోకేష్ తీసుకెళ్లారు. ఆఖరికి తన తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణిని కూడా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని లోకేష్ చెప్పా రు. దినిపై అమిత్‌షా స్పందిస్తు 'చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టారు? నీపై ఎన్ని కేసులు పెట్టారు' అని లోకేష్‌ని అడిగి తెలుసుకున్నారు. కక్ష సాధింపుతో జగన్ ప్రభుత్వం పెట్టిన కేసులు, ట్రైల్ కోర్టు, హై కోర్టు, సుప్రీం కోర్టు పరిధిలో వివిధ కేసులకు సంబంధించి జరుగుతున్న విచారణ గురించి అమిత్ షాకి లోకేష్ వివరించారు.

73 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తిని కేసుల పేరుతో ఇబ్బంది పెట్టడం మంచిది కాదు అని ఈ సందర్భంగా అమిత్ షా అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ఆరోగ్యం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని పరిణామాలను గమనిస్తున్నాను అని లోకేష్‌తో అమిత్ షా అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ అధ్యక్షురాలు పురంధరేశ్వరి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

# యువత కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్త పథకం

- యువత కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం సరికొత్త పథకం
- నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు పెంపొందించటం లక్ష్యం
- మేరా యువ భారత్(మై భారత్) పేరుతో వేదిక
- అక్టోబర్ 31న ప్రారంభం

న్యూఢిల్లీ: యువత కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మేరా యువ భారత్ (మై భారత్) పేరుతో ఓ స్వయంప్రతిపత్తి కలిగిన వేదికను ఏర్పాటు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా యువత నైపుణ్యాభివృద్ధి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం లక్ష్యం. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాతో పంచుకున్నారు.

యువత నైపుణ్యాభివృద్ధికి ఒక డిజిటల్ వేదికను తీసుకురావడమే మేరా యువ భారత్ లక్ష్యమని తెలిపారు. యువత తమకు కావాల్సిన అవకాశాలను పొందడంతో పాటు సుసంపన్న భారత్ ఏర్పాటుకు ప్రభుత్వానికి, పౌరులకు మధ్య వారధులుగా వ్యవహరిస్తారన్నారు. ఈ వేదిక ద్వారా 15 నుంచి 29 ఏళ్ల వయస్సు ఉన్న వారికి ప్రయోజనం ఉంటుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా అక్టోబర్ 31న ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. అలాగే, కేబినెట్ భేటీలో కొన్ని ఖనిజాలకు సంబంధించి రాయల్టీ రేట్లను



నిర్ణయించారు. లిథియం, నియోబియం ఖనిజాలకు మూడు శాతం, అరుదుగా లభించే ఖనిజాలకు ఒక శాతం రాయల్టీ విధించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మూడు ఖనిజాలకు దేశంలోనే తొలిసారిగా కేంద్రం వేలం నిర్వహించబోతోంది.

**ఇంటి దగ్గరే నారాయణ విచారణ**

# సీఐడీకి హైకోర్టు ఆదేశం

అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్‌ఆర్) కేసులో మాజీ మంత్రి నారాయణను ఇంటి దగ్గరే విచారించాలని సీఐడీని హై కోర్టు ఆదేశించింది. ఈకేసులో విచారణకు రావాలంటూ మాజీ మంత్రి నారాయణకు సీఐడీ నోటీసులు ఇవ్వటంతో ఆయన హై కోర్టును ఆశ్రయించారు. దీనిపై




బుధవారం విచారణ జరిగింది. తన వయసు దృష్ట్యా ఇంటి దగ్గర విచారించడంతో పాటు న్యాయవాదిని కూడా అనుమతించాలని నారాయణ కోరారు. సీఐడీ నోటీసులో విచారణకు పేర్కొన్న తేదీ దాటిపోవ డంతో మరోసారి తాజాగా నోటీసులు జారీ చేయాలని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. నారాయణ వయస్సు, ఆరోగ్యం దృష్ట్యా అయనను ఇంటి దగ్గర న్యాయవాది సమక్షంలో విచారించాలని స్పష్టం చేసింది. గతంలో నారాయణ విచారణ సందర్భంగా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలుచేయాలని సీఐడీకి ఆదేశించింది.

**మంగళగిరి పార్టీ కేంద్రాలయానికి చేరుకున్న**

# నారాయణ పాదయాత్ర

**చంద్రబాబుకు మద్దతుగా నంద్యాల నుంచి రాజమండ్రి యాత్ర చేపట్టిన టీడీపీ కార్యకర్త**

విజయవాడ (చైతన్యరథం): టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు జ్యూడిషియల్ రిమాండ్‌ను నిరసిస్తూ నారా భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గం బండిఆత్మకూరు మండలం, చినదేవళాపురం గ్రామానికి చెందిన చింతల నారాయణ మహాపాదయాత్ర చేపట్టారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, వైసీపీ మూకలు దాడులకు పాల్పడిన మొక్కవోని దీక్షతో పాదయాత్ర సాగిస్తున్నారు. బుధవారం మంగళగిరిలోని కేంద్ర కార్యాలయానికి చేరుకున్న నారాయణకు పార్టీ నేతలు స్వాగతం పలికారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు నడిపిన వ్యక్తిని ఈ రోజు అక్రమ కేసులు బనాయించి జైల్లో ఉంచడం బాధాకరమని, ఇదిచూసి భరించలేని తాను అధినేతకు మద్దతుగా పాదయాత్ర చేపట్టం జరిగిందని నారాయణ తెలిపారు. అక్రమ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని నారాయణ పేర్కొన్నారు.



# బాలుడి వైద్యానికి రూ.75 వేలు అందించిన గద్దె



విజయవాడ (చైతన్యరథం) : గుణదల అరుల్నగర్కు చెందిన 12 ఏళ్ల బాలుడు మేరుగు సుమన్ ఇటీవల తీవ్రజ్వరం రావడంతో కిందపడి పోయి స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలోకి వెళ్ళి నగరంలోని ఒక ప్రయివేటు హాస్పటల్లో వైద్యం పొందుతున్నారు. మేరుగు సుమన్ తండ్రి ప్రసన్న కుమార్ డ్రైవర్గా, తల్లి సుమతి రోజువారి కూలిపని చేసుకుని జీవనం కొనసాగించేవారు. వీరు తమ స్తోమతకు మించి కుమారుడుని బ్రతికించుకు నేందుకు సుమారు రూ. 7 లక్షల వరకు ఖర్చు చేయడం జరిగింది. తమ కుమారుడు వైద్యానికి ఇంకా లక్షల్లో డబ్బులు అవసరమైని వైద్యులు చెప్పడంతో వారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెంటనే స్పందించి మేరుగు సుమన్ తండ్రి మేరుగు ప్రస న్న కుమారునికి తక్షణ సాయంగా బుధవారం ఉదయం అశోక్ నగర్ లోని తెదేపా కార్యాల యం లో రూ.75 వేల నగదును ఆయన సొంత నిధుల తో అందజేశారు. మేరుగు సుమన్ ఆరోగ్య పరిస్థితి గురించి హాస్పటల్ యాజమాన్యంతో కూడా మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మేరుగు సుమన్ వైద్య ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుని వారికి అండగా నిలవాలని డివిజన్ పార్టీ అధ్యక్షులు నందిపాటి దేవానంద్కు గద్దె రామమోహన్ సూచించారు. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇటువంటి సమస్యలతో ఇబ్బందిపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్.ఓ.సిలు మంజూరు చేయించి ఎంతో మంది పేదల ఆరోగ్యాలను కాపాడటం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి అనేది పేరుకు మాత్రమే ఉందని, నిధులు మంజూరు చేసి బాధితులను ఆదుకోవడానికి మాత్రం ఏ సహాయం అందించడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి ఈ విధంగా ఇబ్బంది పడేవారి కోసం ముఖ్యమంత్రి సహాయ నిధిని కొనసాగించి, ఆర్థిక సహాయాలు అందించాలని కోరారు.

# మంచి నీటి సదుపాయాలు మెరుగుపరచాలి



- పారిశుద్ధ్యంపై కార్పొరేషన్ అధికారులు దృష్టి పెట్టాలి
- గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ మొహమ్మద్ నసీర్

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాత గుంటూరు, ఆనందపేట, బాలాజీ నగర్, వినోబానగర్, ప్రగతినగర్లోని పలు ప్రాంతాల్లో కలుషిత నీటి కారణంగా ప్రజలు తీవ్ర విషజ్వరాలతో ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం నియోజకవర్గం పరిధిలోని నందివెలుగురోడ్డు, పొన్నూరు రోడ్డులో ఉన్న వాటర్ రిజర్వాయర్ ట్యాంక్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... గుంటూరు తూర్పులో పలు ప్రాంతాల్లో కలుషిత నీరు వస్తుందని దీంతో ప్రజలు విష జ్వరాలు భారీనపడుతున్నారని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు మంచినీటిని అందించే ట్యాంకులు వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. కలుషిత నీరు ఎలా వస్తుంది? అధికారుల దృష్టికి తీసుకెళ్ళి మంచినీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్లో పైపుల మరమ్మతులు ఉంటే వాటిని ముమ్మరంగా పూర్తి చేయాలని, ప్రజలకు కూడా నీటిని కాచి వడపోసి త్రాగడం మంచిదని పలు జాగ్రత్తలు తీసుకువాలని కోరారు. వైసీపీ అసమర్థ ప్రభుత్వం ఎక్కడ అభివృద్ధి మరమ్మతుల పనులు, కొత్త పైపుల నిర్మాణాలకు ముందడుగు వేసే పరిస్థితిలో కూడా లేదని ప్రజలే కొన్ని రోజులు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికి సురక్షితమైన నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యల్లావుల అశోక్, షేక్ రబ్బాని, బట్ట రాజా, జ్యోతుల జస్వంత్, గొళ్ల ప్రభాకర్, రియాజ్, వేములకొండ శ్రీనివాసరావు, వేల్పూరు కిరణ్, కొనకళ్ల సత్యం, పాటిబండ్ల బలరాం, హఫీజ్, నాగిరెడ్డి, నాయుడు మధు, సముద్రాల గణేష్,తిరుమల రాజా, దాసరి రావణ్,రుద్ర సాయి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు అండగా వైసీపీ నుండి టీడీపీలోకి చేరికలు



- 27వ రోజు జగ్గంపేట నియోజకవర్గ తెలుగు రైతు కమిటీ ఆధ్వర్యంలోరిలే నిరాహార దీక్షలు
- పార్టీ కండువాళ్ళతో సాదరంగా స్వాగతించిన రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం) : చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ 27వ రోజు జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగు రైతు కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొన సాగాయి. ఈ దీక్షా శిబిరం వద్ద చంద్రబాబుకు మద్దతుగా జగ్గంపేట మండలం రాజపూడి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి కుంచె అర్జీవేణి ఆధ్వర్యంలో బత్తుల నాగలక్ష్మి, బత్తుల అర్జున్, మామిడి మరియమ్మ, మామిడి లోవరాజు, పోలినాటి నాని, బాడ అభిషేక్, పెదపాటి బుజ్జిబాబు, కంచు మోతి వీర వెంకటరమణ, బత్తుల సోమరాజు తదితరులు కాకినాడ రోడ్లో గల టీడీపీ రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క అవకాశం అని జగన్ మాయమాటలతో రాష్ట్ర ప్రజలతోపాటు దళితుల ఓట్లు వేయించుకుని గద్దెనెక్కి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చి, గత టీడీపీ ప్రభుత్వ అమలైన దళితులు యొక్క 27 పథకాలను రద్దుచేసి దళితులపై దాడులు చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళితులకు చాలా అన్యాయం చేసిందని అదేవిధంగా ఒక నిబద్ధత కలిగిన నాయకులు చంద్రబాబు లాంటి వ్యక్తిని అక్రమ అరెస్టు చేసి జైలు పాలు చేయడం చాలా అన్యాయమని దీనిపై నిరసన తెలియజేస్తూ గురువారం చంద్రబాబుకు మద్దతుగా చేస్తున్న రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు కు అండగా నిలబడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్న మీ అందరికీ స్వాగతం పలుకు తున్నానని రాబోయే రోజుల్లో ఈ రాక్షస పరిపాలన అంతం చేద్దామని అన్నారు. వైసీపీ నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కమిటీ ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధి అడపా భరత్ కుమార్, ఉంగరాల రాము, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వీరంరెడ్డి కాశిబాబు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, ఉప్పలపాటి బులెబ్బు, కందుల సత్యనారాయణ, నంగన నారాయణరావు, ముమ్మన దుర్గ, గనిశెట్టిసన్యాసిరావు, నంగన శ్రీను, తాడ్రంగి శ్రీను గద్దె కృష్ణ, గొర్రెపాటి కార్తీక్, చింత అప్పలరాజు, నాలుగు మండలాల తెలుగు రైతు అధ్యక్షులు అన్ని గ్రామాల నుంచి రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా పాదయాత్ర

- తెదేపా కార్యకర్త చింతల నారాయణ



నంద్యాల (చైతన్యరథం): వైకాపా కార్యకర్తలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, దాడులు చేసినా బెదిరేది లేదని నంద్యాల జిల్లాకు చెందిన తెలుగుదేశం కార్యకర్త చింతల నారాయణ అన్నారు. చంద్ర బాబుకు మద్దతుగా రాజమ హేంద్రవరం వరకు తన పాదయాత్ర కొనసాగిస్తానని స్పష్టంచేశారు. పార్టీ రుణం తీర్చుకునేందుకు, చంద్రబాబుపై అభిమానాన్ని చాటుకునేందుకు, భువనమ్మకు సంఘీభావం తెలిపేందుకు యాత్ర చేస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, తిరువూరు నియోజక వర్గ ఇన్చార్జి శావల దేవదత్ కలిసి సంఘీభావం తెలియజేశారు.

# టీడీపీ అధినేత చంద్రబాబు నాయకత్వం కోసం పోరాటం చేద్దాం : బికే పార్థసారథి



పెనుకొండ (చైతన్యరథం) : నియోజకవర్గం రొద్దం మండలం దొడగట్ట గ్రామ పంచాయతీలోని వైటీ రెడ్డిపల్లి, రంగాపురం, దొడగట్ట, కొట్టాల గ్రామాలలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను ప్రజలకు వివరి స్తూ బాబుతో నేను బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలు ప్రజలకు అందించి అనంతరం ప్రజలను ఉద్దేశించి పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని, ఈ వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు చేసి ముందుకు సాగామన్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాబోయే ఆరు నెలల పాటు ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సైనికుడై ముందు కు సాగాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు వివరిస్తూ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు దాంతోపాటు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మనమందరం సమిష్టిగా ఉంటూ పోరాటం చేసి వైసీపీ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని అడుగులు వేయాల్సిన అవసరం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిల్క్ డెవలప్మెంట్ కేసులో వాస్తవాలు తెలియజేస్తూ టీడీపీ నేతల ప్రచారం

- యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

విజయవాడ (చైతన్యరథం): ఎటువంటి ఆధారాలు లేని కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఇరికించి జగన్ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందుతుందని ఈ కేసులో ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో చేపట్టిన కరపత్రాల పంపిణీ కార్యక్రమం స్థానిక 42వ డివిజన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో శ్రేణులు చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబుపై జరుగుతున్న దుష్ప్రచారం గురించి ప్రజలకు తెలియజేశారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు న్యాయస్థానాల్లో నిలబదవని ఎన్ని ఇబ్బందు లకు గురిచేసిన చంద్రబాబు కు న్యాయం తప్పకుండా జరుగుతుందన్నారు. ఈ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెలుగు యువత అధ్యక్షు లు బత్తుల కాశీ విశ్వనాథ్, బూత్ ఇంఛార్జి విత్తం శివ కుమార్,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సోనూ, తరుణ్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని కళ్ళు ఉండి.. చూడలేని గుడ్డి ప్రభుత్వం పాలిస్తోంది

- నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తారా?
- సైకో ఇజంతో విలువలు మరిచి శునకానందం పొందుతారా?
- ఇంకా ఎన్నాళ్లీ అరాచకం..
- వచ్చేది తెదేపా ప్రభుత్వమే అసలు, వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం
- ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నాయకుడు పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు ధర్మవరం పట్టణంలో స్థానిక గాంధీ సర్కిల్ నందు గల గాంధీ విగ్రహం ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కళ్ళకు గంతలు కట్టుకుని తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి ప్రజాస్వామ్య విలువలను ఏమాత్రం పాటించకుండా పూర్తిగా అహంకారపూరిత ధోరణితో రాజ్యాంగ విలువలను సైతం తుంగలో తొక్కి రాజకీయ ప్రత్యర్థుల నాశనమే లక్ష్యంగా బ్రిటిష్ పాలకులు మాదిరిగా అన్ని కీలక శాఖల్లోనూ తన మనుషుల్ని నియమించుకొని వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ, ప్రశ్నించే ప్రతి ఒక్కడి మీద తప్పులు కేసులు బనాయించడం పైనే శ్రద్ధ చూపుతున్నారని శ్రీరామ్ అన్నారు. అంతేకాక వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం లాంటి నియంతృత్వ పోకడల్ని కొనసాగిస్తూ, రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి అనేది లేకుండా, అవినీతి పనులు మాత్రమే కొనసాగిస్తున్నారని ఇలాంటివన్నీ ప్రతిపక్ష నాయకుడు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు తెలియజేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ పోరాడుతున్నందుకే 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎక్కడా అవినీతి మరక అంటని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి నిర్బంధించిన ఈ గుడ్డి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించడానికే కళ్ళకు గంతులు కట్టుకొని దీక్ష చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

## 33 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో చంద్రబాబును నిర్బంధించారు



- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి పక్క రాష్ట్రంతో చేతులు కలిపి కక్షపూరిత వైఖరి, రాజకీయ కుట్రకోణంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నారని, చంద్రబాబునాయుడు ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి టీడీపీ జైలు సిబ్బంది బాధ్యత తీసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. కృష్ణా జలాలపై మన రైతాంగాన్ని చైతన్యపరిచి హక్కులను కాపాడాలని చంద్రబాబు జైలు నుంచి మన నేతలకు పిలుపునిచ్చారు. జగన్ రెడ్డి తెలివి తక్కువ తనం, లాలూచీ పడడంతో నీటి కేటాయింపుల్లో మన హక్కులు కోల్పోయమని, అపెక్స్ కౌన్సిల్లో ఎందుకు నోరు తెరవ లేకపోయారో జగన్మోహన్ రెడ్డి ఇంతవరకు రాష్ట్ర ప్రజలకు రైతాంగానికి సమాధానం ఎందుకు చెప్పలేదో చెప్పాలన్నారు. నాడు టీడీపీ హయాంలో చేపట్టిన పవిత్ర సంగమంలో నేడు సంఘ విగ్రహ శక్తులు స్వైర విహారం చేస్తున్నారని, టీడీపీ అభివృద్ధి చేస్తే వైసీపీ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన ముదిరాజ్ సామాజిక వర్గ కుటుంబాలు



శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో శ్రీశైలం పాల కొట్టాల కాలనీకి చెందిన 50 ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు కర్ల కొండయ్య, కర్ల మల్లికార్జున, పిట్టల వెంకటేశ్వర్లు, పిట్టల కొండయ్య, చెంబెటి నరసింహులు, పాల రమేష్ తదితరుల ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## నేరస్తులకు కొమ్ము కాస్తున్న వైసీపీ పాలెగాళ్లు

- శౌంరి శివరాం ప్రసాద్ గౌడ్



విజయవాడ (చైతన్యరథం): జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలన కక్షలు, అరాచకాలు, దౌర్జన్యాల తోనే గడిచిపో యిందని కృష్ణాజిల్లా గౌడ సాధికారిక కమిటీ కన్వీన ర్ శౌంరి శివరాం ప్రసాద్ గౌడ్ వ్యా ఖ్యానించారు. రేపల్లె నియోజకవర్గంలో అమర్నాథ్ గౌడ అనే పదో తరగతి పిల్లవాడిని వైసీపీ నేతల ప్రోద్బలంతో చంపేసి, వారి కుటుంబ సభ్యులను బెదిరించా రని, వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన దగ్గర డ్రైవర్‌గా పనిచేసిన సుబ్ర హ్మణ్యం అనే వ్యక్తిని చంపేసి డోర్ డెలివరీ చేశాడని, వై.ఎస్ వివేకా నంద రెడ్డిని అత్యంత ఘోరంగా హత్య చేసిన వ్యక్తులకు జగన్ రెడ్డి కొమ్ము కాస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందని, వీటన్నింటి వెనక వైసీపీ నాయకుల హస్తం ఉన్నా రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ చోద్యం చూస్తుందన్నారు. నా బీసీలు, నా బీసీ లు అంటూ పదే పదే మాట్లాడే జగన్ రెడ్డికి ఇవన్నీ కనిపించక పోవడం దారుణమన్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలే అత్యధికంగా బాధితులై య్యారని అన్నారు. చట్టం ముందు అందరూ సమానమని, ఎవరు తప్పు చేసినా 21 రోజుల్లో శిక్ష వేస్తామని హెూరెత్తించిన జగన్‌రెడ్డికి ఈ కేసుల్లోని నేరస్తులపై ఏం చర్యలు తీసుకున్నాడో సమాధానం చెప్పగలరా అని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వంలో బీసీ కార్పొ రేషన్ ద్వారా బీసీలకు ఎన్నోరకాల లబ్ది చేకూరిందని, జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీ కార్పొరేషన్ ను నిర్వీ ర్యం చేశారన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా వికలాం గులకు కూడా ట్రై సైకిల్ ఇవ్వలేని దుస్థితిలో జగన్ రెడ్డి ప్రభుత్వం ఉందన్నారు. విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు నాణ్యతలేని సరుకులా?

- గర్భిణీలకు ఇచ్చే ఖర్జూరాల్లో పాము కలేబరం
- చిత్తూరు ఘటనపై మండిపడ్డ సప్తగిరి ప్రసాద్

చిత్తూరు (చైతన్యరథం) : ఇప్పటి వరకు ఎన్ని ప్రభుత్వాలు గద్దెనెక్కినా.. ప్రజల డబ్బుతో ప్రచారం చేసుకోవడంలో మాత్రం తనకు తానే సాటి అని సీఎం జగన్ నిరూపించుకుంటున్నారు. సర్కార్ తీసుకొచ్చే పథకాలు కొత్తవైనా.. పాతవైనా.. క్షేత్రస్థాయిలో అవి అమలైనా.. కాకపోయినా వాటి పేరుతో ఆయన చేసుకొనే ప్రచారానికి మాత్రం ఢోకా ఉండదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే సరుకుల ప్యాకెట్లపై సీఎం జగన్‌రెడ్డి చిత్రాలతో పాటు నవరత్నాల పథకాలు గురించి పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారని, అంగన్వాడి కేంద్రాలకు సరఫరా చేసే సరకు నాణ్యతను కాంట్రాక్టర్లు పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. వైసీపీ నేతలే కాంట్రాక్టర్ల అవతారమెత్తి ఏమాత్రం నాణ్యతలేని సరకులు సరఫరా చేస్తున్నారని, తాజాగా చిత్తూరు జిల్లా, బంగారు పాల్యం మండలం, జంబువారిపల్లి, అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు ఇచ్చే ఎండు ఖర్జూరంలో పాము కళేబరం వెలుగుచూడటం దారుణమన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సరఫరా చేసే బాధ్యత ముఖ్యమంత్రి బంధువుల కంపెనీలకే అప్పగించి నాణ్యత లేని వస్తువులు సరఫరా చేయడం ఎంత వరకు సమంజసమని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాణ్యత లేని సరుకులు అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసి.. అంగన్వాడీ కార్యకర్తలర్తను బాధ్యులను చేయడమేంటని ప్రశ్నించారు. బాలింతలు, చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కందిపప్పు, వేరుశెనగ చిక్కీలు, ఖర్జూరాల్లో నాణ్యత ఉండడం లేదని, ప్రభుత్వం ఇస్తున్న కోడిగుడ్డు 50 గ్రాములు కూడా ఉండటం లేదని, కేవలం 35 గ్రాములు మాత్రమే ఉంటుందని అన్నారు. గతంలో ఒక నెలకు ఇచ్చే చిక్కీలు 1,250 గ్రాములుంటే ఇప్పుడది.. 250 గ్రాములకు పరిమితమైందని తెలిపారు. బెల్లం 1 కేజీ ఇస్తుంటే ఇప్పుడు 250 గ్రాములకు పరిమితం చేశారు. ఇలా అన్ని రకాల వస్తువుల పరిమాణాన్ని తగ్గించేశారని మండిపడ్డారు. నాణ్యతలేని సరుకులు సరఫరా చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, జిల్లా క్రిస్టియన్ అధ్యక్షుడు మేషక్, పూతలపట్టీ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, చిత్తూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజా తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు విద్యార్థి వినూత్న నిరసన




వినుకొండ (చైతన్యరథం): టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పలనాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ.ఆంజనేయులు ఆదేశాల మేరకు తెలుగు విద్యార్థి నాయకులు బుధవారం వినూత్న నిరసన చేపట్టారు. బాబు కోసం మేము సైతం అంటూ ప్లే కార్డ్ లు ప్రదర్శిస్తూ బనవోలు వద్ద గుండ్లకమ్మ నదిలో అర్థ నగ్నంగా నిలిచి నినాదాలు చేస్తూ వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. సైకో జగన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందుల కు గురి చేస్తున్నారని తప్పుడు కేసులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు త్వరలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి భేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నర్రా కిషోర్ ,పార్లమెంటు అధికార ప్రతినిధి వీరగంధం ప్రశాంత్ , నియోజవర్గ కార్యదర్శి కాకాని బ్రహ్మనాయుడు, నియోజవర్గ అధికార ప్రతినిధి వక్కలగడ్డ నాగార్జున, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మణ్, శ్రీను, కోటి ,నాగేంద్ర, సౌరిబాబు, రాంబాబు, చంటి, వెంకట గురు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బీద రవిచంద్ర తో జనసేన నేతలు భేటీ

- ప్రజా సమస్యలపై కలిసి పని చేద్దాం
- ప్రజా కంటక ప్రభుత్వంను గద్దె దింపుతాం



నెల్లూరు (చైతన్యరథం) : తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌తో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. నెల్లూరు మాగుంట లే అవుట్ నందు ఉన్న బీద రవిచంద్ర నివాసానికి విచ్చేసిన జనసేన నేతలు ఆయనను శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందించారు. అనంతరం జనసేన నేతలను బీద రవిచంద్రయాదవ్ సన్మానించారు.

ఈ మర్యాదపూర్వక భేటీలో చంద్రబాబు అక్రమ అరెస్టు, వైసీపీ ప్రభుత్వ అసమర్థత జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వ పోకడలు, జిల్లాలో స్థానిక సమస్యలు ప్రభుత్వ వైఫల్యాలు, భవిష్యత్తు ఉమ్మడి కార్యాచరణపై చర్చించారు. ఈ భేటీలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు సుజయ్ బాబు, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు కొట్టె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కష్టకాలంలో కూడా టీడీపీలోకి వలసలు

- పేరూరు గ్రామంలో పలువురు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు
- ఇది ప్రజాగ్రహానికి నిదర్శనమన్న మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం) : పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టై.. కష్టకాలంలో ఉన్న సమయంలో కూడా పలు రాజకీయ పార్టీల వారు టీడీపీ వైపే చూస్తున్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి రావడమేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు గ్రామంలో బాబుతోనే నేను కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని.. స్కిల్ డెవలప్మెంట్, ఇన్నర్ రింగ్ రోడ్ , ఫైబర్ నెట్ అంశాల్లో ఏం జరిగిందన్న విషయం వివరించారు. అనంతరం గ్రామంలో ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. అలాగే కనగానపల్లి మండలం శివపురం గ్రామం నుంచి 8కుటుంబాల వారు కూడా ఇదే సమావేశంలో పార్టీలో చేరారు. వీరందరికి తెదేపా కండువాలు కప్పి.. పరిటాల సునీత సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో గందూడి గోవిందప్ప, బడిగి నాగభూషణ, కోళ్ల రామమూర్తి, బొమ్మితిపల్లి గంగన్న, అడవాల రంగప్ప, బడిగి నంజుండ, అడవాల నారాయణస్వామి, కాయల భీమప్ప, అడవాల అదినారాయణ, కాయల కిష్టప్ప, బడిగి వినయ్ కుమార్, బడిగి నరసింహులు, బడిగి నరేష్, బడిగి సాయి, బేల్దారి రంగప్ప, బడిగి రామమోహన్, మణి, తిప్పేస్వామి, కురాకుల శారద, మశ్చీంద్ర, బడిగి నాగలక్ష్మి, బడిగి కిష్టప్ప, పూసల ముత్యాలప్ప, పెంకుల మల్లికార్జున ఉన్నారు. కనగానపల్లి మండలం శివపురంకి చెందిన నరసింహులు, మల్లికార్జున, నరేష్, సాయి, హరి, జీడిపల్లి రాము, నరేష్, ఈశ్వరయ్యలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలోకి కొత్తగా వచ్చామన్న ఆలోచన లేకుండా పాత నాయకులతో కలసిపోయి టీడీపీ విజయానికి కృషి చేయాలని సూచించారు.

ఇంత కష్ట కాలంలో కూడా టీడీపీని ప్రజలు నమ్ముతున్నారని.. అలాగే మిగిలిన పార్టీలకు భవిష్యత్ లేదని చెప్పేందుకు ఇదే ఉదాహరణ అని సునీత అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె నాయకులతో అన్నారు. ఈ ఐదు నెలలు కష్టపడి పని చేస్తేనే అధికారం సాధ్యమవుతుందన్నారు.

### చంద్రబాబునాయుడు నిర్దోషిగా విడుదల కావాలని

# ఫాతిమా మసీదులో మైనార్టీ నాయకులు ప్రార్థనలు

మంగళగిరి (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని, నిర్దోషిగా విడుదల కావాలని కోరుతూ బుధవారం మైనార్టీ నాయకులు 28వ వార్డు మర్రిగుంట ఫాతిమా మసీదులో ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు రావాలని అల్లాను ప్రార్థించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు సభలతో పాటు, లోకేశ్ యువగళం పాదయాత్రకు వస్తున్న స్పందనను చూసి జగన్ బెంబేలెత్తిపో యారన్నారు. ఇందులో భాగంగానే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెడుతూ పార్టీ శ్రేణుల్లో మనోస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తు న్నారని విమర్శించారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబుపై జగన్‌రెడ్డి ఎన్ని కేసులు పెట్టినా అంతిమంగా న్యాయమే గెలుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ప్రత్యేక ప్రార్థనలలో మంగళగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఇబ్రహీం, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మంగళగిరి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, గుంటూరు పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి షేక్ ఖాదర్ వలి, షేక్ సుభాని(గల్ఫ్), షేక్ బాషా, షేక్ కరిముల్లా, షేక్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



# నవులూరు గ్రామానికి లోకేష్ సహకారంతో తాగునీరు సరఫరా

- మంచినీటి ట్యాంకర్లను పంపించి 9 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి మండలం నవులూరు ఎం.ఎస్ కాలనీ, ముస్లీమ్స్ బజార్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో రెండు వాటర్ ట్యాంకర్ల ద్వారా బుధవారం 9 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించారు. ఎంఎస్ కాలనీ, ముస్లీమ్స్ బజార్‌కు తాగునీటి సదుపాయం లేకపోవడంతో తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతి రోజు జలధార పేరుతో మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేయిస్తున్నారు. వాటర్ ట్యాంకర్లను పంపి తాగునీటిని సరఫరా చేయిస్తున్న నారా లోకేష్ కు నవులూరు ఎంఎస్ కాలనీ, ముస్లీమ్స్ బజార్ నివాసితులు ధన్యవాదములు తెలిపారు.

# ఓటమి భయంతోనే చంద్రబాబును అరెస్టు చేయించిన జగన్‌రెడ్డి

- వ్యవస్థలను అడ్డుపెట్టుకొని అక్రమ అరెస్టులు
- రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటి సభ్యులు అలం నరసానాయుడు



అనంతపురం (చైతన్యరథం): తప్పుడు కేసులు, అసత్య ప్రచారాలు చేస్తూ, దేశం గర్వించే నేత నారా చంద్రబాబు నాయుడుని జైలులో పెట్టాలనే కక్ష్య తప్ప...ఆయన అరెస్టుకు ఎలాంటి కారణాలు, ఆధారాలు లేవు. లక్షకోట్ల రూపాయలు అవినీతితో అనాడే ఉమ్మడి రాష్ట్రాన్ని దోచేసి 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తి జగన్ రెడ్డి అని అరాచక విధానాలను సామాన్య ప్రజలు కూడా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. నార్పల మండలం నిలువురాయి గ్రామంలో బాబుతో -నేను,, మరియు ప్రజా వేదిక- రచ్చబండ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటి సభ్యులు అలం నరసానాయుడు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించి అక్రమ అరెస్ట్ గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలం నరసానాయుడు మాట్లాడుతూ ఏనాడు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనని వారు సైతం చంద్రబాబుకి బాసటగా నిలుస్తున్నారన్నారు. జగన్ రెడ్డి దుష్టపాలనను అంతమొందించాలని, చంద్రబాబు చల్లని పాలన తిరిగి రాష్ట్రానికి అవసరమని అందరూ భావిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి విషకౌగిలి నుండి రాష్ట్రానికి విముక్తి కలిగించదానికి లక్షలాది మంది రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబుని అన్యాయంగా, జైల్లో పెట్టించి, తద్వారా జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నాడని ధ్వజమెత్తారు.అవినీతి బురదలో నిండా మునిగిన జగన్ ఆ బురదను అందరికీ అంటించేందుకు పన్నిన కుట్రలో భాగమే, ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసు అని తెలియజేసారు. ఎన్నికలు సమీపిస్తున్న వేల చంద్రబాబుని అరెస్ట్ చేసి జైలులో పెట్టడం జగన్ నియంత్రుత్వ పోకడలకు నిదర్శనం అన్నారు. ప్రజల మధ్యన వుండి ప్రజాసమస్యల గురించి మాట్లాడే చంద్రబాబుని వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేసారు. బాబుగారి అరెస్టును జీర్ణించుకోలేక జగన్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిట్టు రంగారెడ్డి, ఎర్రినాగప్ప, జాఫర్, వెంకట నారాయణమ్మ, చంద్రబాబు, లక్ష్మి నారాయణ,తలారి కుళ్లాయప్ప,యూనిట్ ఇంచార్జ్ లు, బుత్ ఇంచార్జ్ లు,గ్రామ కమిటీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు చామూలూరు, నిలువురాయి టీడీపీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైసీపీ మూల్యం చెల్లించుకోక తప్పదు

- టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాద అరవిందబాబు
- 29 వ రోజున కొనసాగిన రిలే దీక్షలు



నరసరావుపేట (చైతన్యరథం) : వైసీపీ ప్రభుత్వానికి మూల్యం తప్పదని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ డాచదలవాడ అరవింద బాబు హెచ్చరించారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక టీడీపీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో బుధవారం రొంపిచర్ల మండలం నాయకుల అధ్వర్యంలో టీడీపీ నేతలు, రిలే దీక్షలో కూర్చు న్నారు. ముందుగా డా.బీ.ఆర్ అంబెడ్కర్, ఎన్టీఆర్, కోడెల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ ఎలాంటి ఆధారం లేకుండా కక్షపూరితంగా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయటం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రం 30 సంవత్సరాల వెనక్కి వెళ్ళిపోయింద న్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని,రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి నాయకులకు వడ్డీతో సహా అన్ని చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల కోటేశ్వరావు,నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మద్దతు తెలిపారు.

## నాందేడ్ ఆసుపత్రిలో..

# కొనసాగుతున్న మరణమృదంగం

**- 24 గంటల వ్యవధిలోనే పసికందుతో సహా 11 మంది మరణించారు**



మహారాష్ట్ర : మహారాష్ట్రలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వివిధ కారణాలతో రోగులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఆ ప్రాంతమంతా మరణ మృదంగం కొనసాగుతోంది. ఇటీవలే నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో 48 గంటల్లో 31 మరణాలు సంభవించాయి. తాజాగా మరోసారి అక్కడ మరణాలు నమోదయ్యాయి. 24 గంటల వ్యవధిలోనే పసికందుతో సహా మొత్తం 11 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో నాందేడ్ ఆసుపత్రిలో గత 8 రోజుల వ్యవధిలోనే వివిధ కారణాలతో మరణించిన వారి సంఖ్య 108కి పెరిగింది.

గత 24 గంటల వ్యవధిలో పలు కారణాలతో మొత్తం 1,100 మంది రోగులు వైద్యచికిత్స కోసం ఆసుపత్రికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. వారిలో 191 మంది ఆసుపత్రిలో చేరినట్లు వివరించారు. కాగా, మరణాల రేటు గతంతో పోలిస్తే కాస్త తగ్గినట్లు వైద్యులు వెల్లడించారు. అంతకుముందు 24 గంటల్లో సగటు మరణాల రేటు 13గా ఉండేదని.. ప్రస్తుతం ఆ సంఖ్య 11కి పడిపోయినట్లు వివరించారు. కాగా, ఆసుపత్రిలో రోగుల వరుస మరణాలకు మందుల కొరతే కారణమని వస్తున్న వార్తలపై సదరు వైద్య వర్గాలు కొట్టిపారేశారు.

కాగా, ఇటీవలే మహారాష్ట్రలోని పలు ఆసుపత్రుల్లో కూడా రోగులు వరుసగా ప్రాణాలు కోల్పోయారు. నగరంలోని ఛత్రపతి శంభాజీనగర్‌లోని జీఎంసీహెచ్‌లో 24 గంటల్లో 18 మరణాలు నమోదయ్యాయని ఓ అధికారి తెలిపారు. నాగ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి లో 24 గంటల వ్యవధిలో 14 మంది మరణించినట్లు ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. అదేవిధంగా, నగరంలోని ఇందిరా గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో 24 గంటల్లో తొమ్మిది మరణాలు సంభవించినట్లు ఆసుపత్రి సీనియర్ వైద్యులు తెలిపారు.

## బ్రహ్మోస్ మిస్సైల్ పరీక్ష విజయవంతం..!

ఢిల్లీ : భారత వైమానిక దళం తూర్పు ద్వీపసముద్ర తీరప్రాంతానికి సమీపంలో బ్రహ్మోస్ మిస్సైల్ ఎర్త్ టూ ఎర్త్ వెర్షన్‌ను విజయవంతంగా పరీక్షించింది. టెస్ట్ ఫైర్ విజయవంతమైందని, మిషన్ అన్ని లక్ష్యాలను సాధించిందని ఎయిర్‌ఫోర్స్ పేర్కొంది. ఈ సందర్భంగా మిస్సైల్‌కు సంబంధించిన టెస్ట్ ఫైరింగ్‌కు సంబంధించిన వీడియోను సైతం ట్వీట్ చేసింది. కిలోమీటరు దూరంలోని లక్ష్యాలను మిస్సైల్ ఛేధించనున్నది. బ్రహ్మోస్ మిస్సైల్ పిన్‌పాయింట్ ఖచ్చితత్వంతో లక్ష్యాన్ని విజయవంతంగా ఛేధించగా.. భారతీయ అమ్ములపొదిలో మరో 'బ్రహ్మాస్త్రం' చేరనున్నది. బ్రహ్మోస్ మిస్సైల్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించిందని రక్షణ శాఖ అభినందించింది.



## రోడ్డు ప్రమాదంలో ఆరుగురు యువకుల దుర్మరణం



హర్యానా : సెర్లా శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు యువకులు దుర్మరణం చెందారు. భివానీలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. యువకులు ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. సంఘటనా స్థలంలో నలుగురు యువకులు మరణించగా.. ఆసుపత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయ్యింది.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. అయితే, ప్రమాదంలో లారీ వెనుక తాడును సరి చేస్తున్న క్లీనర్ సైతం మృతి చెందాడు. లారీ క్లీనర్‌ను యూపీకి చెందినవాడు కాగా.. మృతులను బుధేరాకు చెందిన వారిగా గుర్తించారు. యువకులు ఓబ్రా నుంచి బహాల్ వైపు వెళు న్న సమ యంలో ప్రమాదం జరిగింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తున్నది.

## క్యాబ్ డ్రైవర్‌పై దాడి..



**- కారుతో ఢీ కొట్టి 200 మీటర్లు ఈడ్చుకెళ్లిన దుండగులు**

న్యూఢిల్లీ : దేశరాజధాని ఢిల్లీలో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ కారును దొంగలించిన దుండగులు.. ఆ కారు డ్రైవర్‌ను ఢీ కొట్టి 200 మీటర్ల దూరం అలానే ఈడ్చుకెళ్లారు. ఈ ఘటనలో సదరు క్యాబ్ డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. వసంత్ కుంజ్ ప్రాంతంలో మంగళవారం రాత్రి 11:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫరీదాబాద్‌కు చెందిన బిజేంద్ర (45) క్యాబ్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మహిపాల్‌పూర్ ప్రాంతంలో తన కారులో వెళ్తుండగా.. కొందరు దుండగులు అతడిపై దాడి చేశారు. అతన్ని కారు నుంచి బయటకు తోసేసి కారుతో పరారయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో బిజేంద్ర దుండగుల్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా.. వారు అతడిని కారుతో ఢీ కొట్టారు. అనంతరం అలానే 200 మీటర్లు ఈడ్చుకెళ్లారు. ఈ ఘటనలో క్యాబ్ డ్రైవర్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టారు. కాగా, ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.

## ఆన్ లైన్ మోసగాళ్ల చేతిలో మోసపోయిన డీఎంకే ఎంపీ

**- రూ.1లక్ష కోల్పోయిన డీఎంకే ఎంపీ**



ఢిల్లీ : మాజీ కేంద్ర మంత్రి, డీఎంకే ఎంపీ దయానిధి మారన్ ఆన్‌లైన్ మోసగాళ్ల చేతిలో చిక్కుకుని రూ. 99వేల 999 పోగొట్టుకున్నారు. అయితే అతను వారితో ఎలాంటి వివరాలను పంచుకోలేదని పోలీసులు తెలిపారు. మంత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్టోబరు 8న తనకు 'తెలియని నంబర్' నుంచి ఫోన్ కాల్ వచ్చిందని, ఆ తర్వాత అతని బ్యాంక్ ఖాతా నుంచి రూ.99వేల 999 డెబిట్ అయ్యాయి. కాలర్‌తో దయానిధి ఎలాంటి సమాచారం పంచుకోనప్పటికీ, కొద్దిసేపటికే అనధికార లావాదేవీ జరిగినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. లోకసభ ఎంపీ ఫిర్యాదు మేరకు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ (సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్) అక్టోబర్ 9న కేసు నమోదు చేసింది. "మోసగాళ్లను కనుగొనేందుకు దర్యాప్తు చేస్తున్నాం. కోల్పోయిన మొత్తాన్ని త్వరగా తిరిగి పొందడం కోసం చెల్లింపు గేట్‌వేకి అభ్యర్థన పంపబడింది" అని సిటీ పోలీసులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. "ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాల గురించి తెలుసుకోవాలని" పోలీసులు ఈ సందర్భంగా ప్రజలను అభ్యర్థించారు. సైబర్ సంబంధిత మోసాల గురించి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930ని సంప్రదించాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cybercerime.gov.in లో తమ ఫిర్యాదును నమోదు చేయాలని వారికి సూచిస్తున్నారు.

## రాజస్థాన్‌లో ఎన్నికల పోలింగ్ తేదీ మార్పు

**- ఈసీ కీలక నిర్ణయం..**

న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్‌లో పోలింగ్ తేదీని నవంబర్ 23కు బదులుగా 25వ తేదీకి మార్చారు. పలు పార్టీలు, ప్రజా సంఘాల విజ్ఞప్తితో ఈసీ పోలింగ్ తేదీ మార్చింది. నవంబర్ 23న భారీగా శుభకార్యాలు ఉన్నందున పోలింగ్ తేదీ మార్చాలని ఈసీకి విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. రాజస్థాన్ అసెంబ్లీకి వచ్చే ఏడాది జనవరి 14తో గడువు ముగియనుంది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది.

2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 200 స్థానాలకు గానూ 100 స్థానాల్లో గెలుపొందింది. బీజేపీ 73 స్థానాల్లో విజయం సాధించింది. బహుజన్ సమాజ్ పార్టీతో పాటు ఇతర పార్టీల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ సీనియర్ లీడర్ అశోక్ గెహ్లాట్ సీఎంగా ప్రమాణం చేశారు.



# చెన్నైను వణికిస్తున్న డెంగ్యూ జ్వరాలు

**- 8 రోజుల్లో 273 మంది బాధితులు**

**- అప్రమత్తమైన ప్రజా ఆరోగ్య శాఖ**

అడయార్(చెన్నై): రాష్ట్రాన్ని డెంగ్యూ దోమ భయపెడుతోంది. గత ఎనిమిది రోజుల్లో ఏకంగా 273 మంది డెంగ్యూ బారినపడ్డారు. దీంతో ప్రజా ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. డెంగ్యూ ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించింది. ముఖ్యంగా డెంగ్యూ దోమల ఉత్పత్తిని నియంత్రించేలా జనావాసాల్లో రసాయనాలను పిచికారి చేయాలని ఆదేశించింది. రానున్న మూడు నెలల్లో ఈ దోమల వ్యాప్తితో డెంగ్యూ జ్వరపీడితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్య సిబ్బంది అప్రతమత్తంగా ఉండాలని ఆదేశించింది. ఇదే విషయంపై వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుడు సెల్వ వినాయగం మాట్లాడుతూ... డెంగ్యూ జ్వరం నిర్ధరణ కోసం నిర్వహించే రక్తపరీక్షల ఫలితాలను ఆరు గంటల్లో ఇచ్చే విధంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఆస్పత్రులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. డెంగ్యూ జ్వరం బాడినపడే వారిని గుర్తించేందుకు ప్రతి



జిల్లాలోనూ ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్టు వెల్లడించారు.

**జనవరి నుంచి ఇప్పటివరకు..**

ఈ యేడాది జనవరి నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ జ్వర పీడితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. జనవరి నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు మొత్తం 4847 మంది డెంగ్యూ బారినపడ్డారు. జనవరిలో 866 మంది, ఫిబ్రవరిలో 641, మార్చిలో 512, ఏప్రిల్‌లో 302, మే నెలలో 271, జూన్‌లో 364, జూలైలో 353, అగస్టులో 535, సెప్టెంబరులో 730, అక్టోబరు 8వ తేదీ వరకు 273 మంది డెంగ్యూ బారినపడినట్టు ప్రజాఆరోగ్య శాఖ వర్గాలు వెల్లడించాయి. అక్టోబరు నెల ప్రారంభమైన తర్వాత ఏకంగా 273 మంది ఈ జ్వరంబారిన పడ్డారు. జనవరి నుంచి రోజుకు సగటున 40 మంది జ్వర పీడితులుగా నమోదవుతున్నారు. అలాగే, నలుగురు డెంగ్యూ జ్వరపీడితులు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 503 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. 2019లో డెంగ్యూ జ్వర పీడితుల సంఖ్య 8527గా ఉంటే 2020లో ఈ సంఖ్య 2410గాను, 2021లో 6039గాను, 2022లో 6430కు చేరుకుంది.

**సమాచార హక్కు చట్టం...**

ఇదిలావుంటే, ఈ నెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్నారు. స్థానిక తేనాంపేటలోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (డీఎంఎస్) ప్రాంగణంలో ప్రజా ఆరోగ్య సంచాలకుడు సెల్వవినాయగంతో పాటు ఆ శాఖ ఉద్యోగులు పాల్గొని సమాచార హక్కు చట్టం కింద వైద్య ఆరోగ్య శాఖలో సమాచారం, గణాంకాలు ఏ విధంగా పొందాలన్న అంశంపై అవగాహన కల్పిస్తారు.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా ఆరోగ్య పరిస్థితి విషమం



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం అత్యవసరంగా విదేశాలకు తీసుకెళ్లాలని అమె చికిత్స కోసం ఏర్పాటు చేసిన మెడికల్ బోర్డు సోమవారం తెలిపింది. బంగ్లాదేశ్‌లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్‌పర్సన్ ఖలీదా జియాకు బంగ్లాదేశ్‌లో అవసరమైన చికిత్స అందడం లేదని, కాలేయ మార్పిడి కోసం విదేశాలకు పంపించాలని ధాకాలోని ఎవర్‌కేర్ హాస్పిటల్‌లోని మెడికల్ బోర్డు తెలిపింది. అమె వయస్సు 78 సంవత్సరాలు. ఖలీదా జియా ఆగస్టు 9 నుంచి ఎవర్‌కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె ప్రాణాలకు ముప్పు ఉందని మెడికల్ బోర్డు కోఆర్డినేటర్, ఫిజిషియన్ ఎస్ఎం సిద్దిక్ తెలిపారు.

ఆమె కాలేయంలో నీరు చేరిందని, నీరు విడుదలవుతుందని సిద్దిక్ చెప్పారు. ఆమె కాలేయానికి ఇన్ఫెక్షన్ సోకింది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే అమెను విదేశాలకు తీసుకెళ్లాలి. అధిక మోతాదులో యాంటీబయాటిక్స్ అమెపై పని చేయవు, కడుపు నుండి నీరు గుండెకు చేరుతుంది. ఇందుకోసం ఆమెను ఇప్పటికే రెండు సార్లు క్రిటికల్ కేర్ యూనిట్‌కు తరలించినట్లు డాక్టర్ తెలిపారు.

మయన్మార్‌లో విషాదం...

# వలసదారులు బస చేసిన శిబిరంపై దాడి..

-11 మంది చిన్నారులు సహా 29 మంది మృతి



మయన్మార్‌లోని వలసదారులు నివాసం ఉంటున్న శిబిరంపై జరిగిన దాడిలో 11 మంది చిన్నారులు సహా 29 మంది మరణించినట్లు షాకింగ్ సమాచారం వెల్లడైంది. మయన్మార్‌తో సరిహద్దుకు సమీపంలో ఉన్న శరణార్థి శిబిరంపై ఫిరంగి దళం దాడి చేసింది. మహిళలు, చిన్నారులు సహా 29 మంది మృతి చెందినట్లు సమాచారం. సైనిక పాలన తిరిగి వచ్చిన తర్వాత పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన దాడుల్లో ఇదొకటి. కచిన్ రాష్ట్రంలో సోమవారం అర్ధరాత్రి షెల్లింగ్ దాడి జరిగింది. కచిన్ ఇండిపెండెన్స్ ఆర్మీ నిర్వహిస్తున్న సరిహద్దు పట్టణం లైసాలోని స్థావరం నుండి 5కి.మీ దూరంలో ఉన్న శిబిరాన్ని (3 మైళ్లు) ఫిరంగిదళం తాకినట్లు నివేదించబడింది. ఈ దాడిలో 29 మంది మరణించారని, ఆర్టిలరీ దాడికి సైన్యమే కారణమని కచిన్ మీడియా పేర్కొంది. ఈ దాడిని వివిధ సంస్థలు ఖండించాయి.

# ఆఫ్ఘన్‌లో 6.3 తీవ్రతతో మరో భూకంపం

ఆఫ్ఘనిస్థాన్‌లో బుధవారం మరో శక్తివంతమైన, 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. ప్రకంపనలు 10 కి.మీ (6.21 మైళ్లు) లోతులో సంభవించిందని పరిశోధనా కేంద్రం జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (జీఎఫ్‌జెడ్) తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రతినిధి ముల్లా సైక్, శనివారం నాటి ప్రకంపనల కారణంగా మరణిం చిన వారి సంఖ్య 4,000 దాటినట్లు ధృవీకరించారు . ఇంకా 20 గ్రామాల్లో దాదాపు 2 వేల ఇళ్లు పూర్తిగా కూలిపోయాయని తెలిపారు. దుప్పట్లు, ఆహారం, ఇతర సామాగ్రి కొరత కూడా ఉందని సహాయ సంస్థలు తెలిపాయి. భూకంపాలు సంభ వించిన ప్రాంతంలో కేవలం ఒక ప్రభుత్వ ఆసుపత్రి మాత్రమే ఉంది. ఆఫ్ఘనిస్తాన్ తరచుగా భూకంపాల బారిన పడుతోంది, ముఖ్యంగా హిందూ కుష్ పర్వత శ్రేణిలో ఇది యురేషియన్, భారతీయ టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉంది.

# ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై ది రాక్ తీవ్ర అవేదన




ఇజ్రాయెల్‌లో హమాస్ సాగించిన నరమేధం పట్ల 'ది రాక్' ప్రసిద్ధి చెందిన డ్వేన్ జాన్సన్ తీవ్ర అవేదన వ్యక్తం చేందారు. రాక్ హృదయపూర్వక సందేశాన్ని బుధవారం నాడు ఇన్‌స్టాగ్రామ్‌లో ద్వారా తెలిపారు. ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ, అమాయకుల ప్రాణాలు కోల్పోయినందుకు తన విచారాన్ని వ్యక్తం చేశాడు. తన పోస్ట్‌లో, "హమాస్ టెర్రరిస్ట్ గ్రూప్ అత్యంత పాశవికంగా యూదు ప్రజలను హతమారుస్తోందన్నారు. ఇది అత్యంత హృదయవిదారక అని చెప్పారు.

"నాకు తెలిసినది ఇలాంటి ద్వేషపూరితమైన ఉగ్రవాద చర్యలు ఎప్పుడూ సమర్థించబడవు. నేను ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నానని, ఈ వినాశకరమైన క్షణంలో, అమాయక బాధితులు, ఆత్మీయుల కోసం దుఃఖిస్తున్న కుటుంబాలందరికీ నా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నాని అన్నారు. అమాయకులందరి జీవితాల కోసం ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం: 3,000 దాటిన మృతుల సంఖ్య

- భారతీయులను తరలించేందుకు కేంద్రం ప్రయత్నాలు



హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఐదో రోజుకు చేరిన తరుణంలో దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య 3000 దాటింది. హమాస్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో మృతుల సంఖ్య వెయ్యి దాటింది. 2,800 మంది గాయపడ్డారు. గాజాలో ఇప్పటి వరకు 900 మంది మృతి చెందినట్లు సమాచారం. గాజాలో భారీ బాంబు దాడులు కొనసాగుతున్నాయి. గాజా వాసులు నీరు, తిండిలేక అవస్థలు పడుతున్నారు. హమాస్ సీనియర్ నేతలను ఉరితీయనున్నట్టు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి గాజా ఇకపై ఎప్పటికీ ఉండదు. నిన్న జరిగిన డ్రోన్ దాడిలో హమాస్ ఆర్థిక మంత్రి జవాద్ అబూ షమల, పొలిట్‌బ్యూరో సభ్యుడు జకారియా అబు మొఅమ్మర్‌లను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. హమాస్ నుంచి గాజా సరిహద్దును స్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం కూడా ప్రకటించింది.

ఇంతలో, ఆయుధాలతో కూడిన మొదటి అమెరికన్ విమానం దక్షిణ ఇజ్రాయెల్‌లో దిగింది. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ గత రోజు ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అంచనా వేసినట్లు వైట్‌హౌస్ తెలిపింది. అమెరికా సైనిక సాయంపై కూడా చర్చించారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. ఇజ్రాయెల్‌తో అమెరికా ఉందని బిడెన్ పునరుద్ఘాటించారు. హమాస్ దాడిలో 14 మంది అమెరికన్ పౌరులు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇంతలో సిరియా నుంచి ఇజ్రాయెల్ వైపు రాకెట్ దాడి జరిగింది. ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి మాట్లాడుతూ మూడు రాకెట్లను ప్రయోగించామని, అయితే వాటిని అడ్డుకుని ప్రతీకారం తీర్చుకున్నామని చెప్పారు. యుద్ధం తీవ్రతరం కావడంతో ఇతర దేశాలు తమ పౌరుల తరలింపును వేగవంతం చేశాయి. కెనడా ఖాళీని ప్రకటించింది. హంగరీ, అల్బేనియా, థాయిలాండ్, మెక్సికో, కంబోడియా, బల్గేరియా, రొమేనియా వంటి దేశాలు సైనిక విమానాలు, ప్రత్యేక చార్టర్డ్ విమానాలను పంపడం ద్వారా ఖాళీ చేయడాన్ని కొనసాగిస్తున్నాయి. గాజాలోని భారత పౌరుల తరలింపునకు పరిమితి ఉందని కేంద్రం స్పష్టం చేసింది. భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్రం పరిశీలనలో ఉందని తెలిపింది. దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటనలు వెలువడలేదు. ఇజ్రాయెల్‌లో 60,000 మంది గుజరాతీ మూలాలున్నట్లు కేంద్రం పేర్కొంది. గాజాలో భారతీయులు కూడా నివసిస్తున్నారు.

# పఠాన్‌కోట్ దాడి సూత్రధారి షాహిద్ కాల్చివేత!



భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, పఠాన్‌కోట్ దాడి సూత్రధారి షాహిద్ లతీఫ్ బుధవారం ఉదయం హతమార్చారు. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో గుర్తుతెలియని సాయుధులు అతడిని కాల్చి చంపారు. ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ సభ్యుడైన 41ఏళ్ల షాహిద్‌పై భారత్‌లో పలు కేసులున్నాయి. లతీఫ్ ఒక మసీదులో ఉండగా, అత్యంత సమీపం నుంచి కాల్పులు జరిపి హతమార్చారు.

భారత్ లో వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న ఉగ్రవాదులు, నేరస్తులు విదేశాల్లో అనుమానాస్పద స్థితిలో చనిపోయిన జాబితాలో ఇప్పుడు తాజాగా లతీఫ్ చేరాడు. ఖలిస్తాన్ మద్దతుదారు, భారత్‌లో వాంటెడ్ లిస్ట్ లో ఉన్న క్రిమినల్ హర్దీప్ సింగ్ నిజ్జర్ ను కెనడాలో ఒక గురుద్వారా ముందు ఈ జూన్ లో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపేశారు. ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్ చీఫ్ పరంజీత్ సింగ్ పాంజ్వర్ ను లాహెూర్ లో ఈ మే నెలలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు.

# రష్యాపై 'జెలెన్‌స్కీ' తీవ్ర ఆరోపణలు



ఇజ్రాయెల్, హమాస్ మధ్య భీకర పోరు కొనసాగుతోన్న వేళ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ రష్యాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇజ్రాయెల్‌పై దాడి చేసిన పాలస్తీనాకు చెందిన ఉగ్రవాద సంస్థ హమాస్‌కు రష్యా మద్దతిస్తోందన్నారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అయన ఉక్రెయిన్, ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితులపై మాట్లాడారు. ఇజ్రాయెల్‌లో హమాస్ కార్యకలాపాలకు రష్యా ఏదో ఒక విధంగా మద్దతు ఇస్తోందని మేము భావిస్తున్నాం. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్ని పరిశీలిస్తే... ప్రపంచాన్ని అస్థిరపర్చేం దుకు రష్యా ప్రయత్నిస్తోందనేది నిజం" అని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. మరోవైపు ఇజ్రాయెల్ విషాదంతో ప్రపంచం, అంతర్జాతీయ సంస్థలు ఉక్రెయిన్ సంక్షోభం గురించి పట్టించుకోట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'ఉక్రెయిన్, ఇజ్రాయెల్‌లో జరిగిన ఘటనలను నేను పోల్చడం లేదు. ఇజ్రాయెల్‌లో ఎంతో మంది వారి ప్రియమైన వారిని కోల్పోయారు. విషాద సంఘటనలు వేరైనా ఈ రెండు సమస్యలు చాలా తీవ్రమైనవి"అని జెలెన్‌స్కీ చెప్పారు.

# ఇజ్రాయెల్‌కు అమెరికా నుంచి మరో యుద్ధ నౌక!



ఇజ్రాయెల్ సమీపంలో రెండవ నేవీ విమాన వాహక నౌకను పంపాలని యునైటెడ్ స్టేట్స్ పరిశీలిస్తోంది, అమెరికా రక్షణ అధికారులను ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ మంగళవారం సాయంత్రం నివేదించింది.

డిస్ట్రాయర్‌ను ఇజ్రాయెల్‌కు దగ్గరగా తరలిస్తున్నట్లు ఆదివారం అమెరికా ప్రకటించింది. పెంటగాన్ కూడా యుద్ధ విమానాలను తూర్పు మధ్యధరా ప్రాంతానికి తరలిస్తుందని, అమెరికా ఇజ్రాయెల్‌కు ఆయుధాలను అందజేస్తుందని, దాని భద్రతా సహాయం ఆదివారం నుంచి కదలడం ప్రారంభిస్తుందని అమెరికా రక్షణ శాఖ అధికారి ఓబ్రిన్ తెలిపారు.

ఇదిలా వుండగా, ఇజ్రాయెల్‌కు దగ్గరగా డిస్ట్రాయర్‌ను తరలించడాన్ని టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ మంగళవారం అమెరికా తీవ్రంగా విమర్శించారు.



www.indialegallive.com

October 16, 2023 ₹ 100

# INDIA LEGAL

STORIES THAT COUNT

SPECIAL REPORT

## The Arrest Of Chandrababu Naidu

The detention of the former Andhra Pradesh chief minister by the CID brings into sharp relief the intriguing story of alleged scams, politically-motivated witch-hunts and misuse of police for settling political scores. The Supreme Court is grappling with a national issue, screaming out for systemic resolution

- Important Verdicts On Political Cases
- The TDP Counterpoint
- Interviews: Former CJI MN Venkatachaliah and Prof Upendra Baxi
- SC Observations In Manish Sisodia Case
- Political And Legal Voices